నేటి దినపత్రిక
# సూర్య

సోమవారం
4 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల

# నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తా

- వైకాపా కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడాలి
- జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని పిలుపు
- పర్చూరులో వైసీపీ నేతల కుట్రలు ఫెయిల్
- ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఓటు హక్కు కాపాడుకునేందుకు చూపిన తెగువ, ధైర్యానికి హ్యాట్సాఫ్
- రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలి
- చంద్రబాబు విజన్ అనుభవంతోనే రాష్ట్ర ప్రగతి
- అభివృద్ధిలో పదేళ్లు వెనక్కి వెళ్ళిన మన రాష్ట్రం
- పోటెత్తిన హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్
- హైదరాబాదు ఆత్మీయ సమావేశంలో తెదేపా బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి





సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్రాన్ని వైసీపీ కబంధ హస్తాల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో హైదరాబాదులో నివాసముంటున్న పర్చూరు నియోజకవర్గ ఓటర్లు ప్రజలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాశనం చేసిన సీఎం జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు వైసిపి చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. ఓట్లు తొలగించేందుకు వైకాపా చేసిన కుట్రలను తిప్పికొట్టి ప్రతి ఓటరు ఓటును కాపాడుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసల కోర్చి చూపిన తెగువ ధైర్యానికి హ్యాట్సాఫ్

మిగతా 3లో





## నూరేళ్ళ జీవితానికి రెండు చుక్కలు

**అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరి**

**ఒంగోలులో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే బాలినేని, కలెక్టర్ దినేష్ కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలియో రహిత సమాజం కోసం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక మంగమూరు డొంక వద్ద గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, స్థానిక శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలియో మహమ్మారిని సమాజం నుండి తరిమివేసేందుకు ప్రతీ ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమంలో బాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో ఈ రోజు నుండి 3 రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల సుమారు 2.40 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 64

మిగతా 3లో

# టిడిపికి జై.. వైసిపికి గుడ్ బై

**ఒంగోలులో వైసిపిని వీడుతున్న నాయకులు, కార్యకర్తలు - తెదేపాలోకి భారీగా మొదలైన వలసలు**

**పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన దామచర్ల - టిడిపి గెలుపే లక్ష్యం కావాలని క్యాడర్‌కు పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒంగోలు రాజకీయాలు వేగంగా మారుతున్నారు. అసంతృప్తి వాదులు పార్టీలను వీడుతున్నారు. ఈ క్రమంలో వైసీపికి నేతలు, కార్యకర్తలు గుడ్ బై చెబుతున్నారు. ఇటీవల కాలంలో ఒంగోలు టిడీపికిలో చేరికలు ఊపందుకున్నాయి. డివిజన్ల వారీగా వలసల పరంపర కొనసాగున్నాయి. మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలుకున్నారు. టిడిపి గెలుపే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని దామచర్ల పిలుపునిచ్చారు.

### 47వ డివిజన్ నేతలు

ఉదయం ఒంగోలు నగరంలోని 47వ డివిజన్ చెందిన వైసీపీ నాయకులు వేమూరి కొండలరావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. వారితో పాటు వచ్చిన నాయకులుకి జనార్దన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 5, 6 డివిజన్ నేతలు

నగరంలోని 5,6వ డివిజన్‌లోని గోపాల్ నగర్ ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు







ఎండేటి వెంకట సుబ్బారావు టీడీపీలోకి చేరారు. ఆయనతోనే పాటు సుమారుగా 25 మందికి జనార్దన్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 16వ డివిజన్ నేతలు

ఒంగోలు నగరంలోని 16వ డివిజన్‌లోని వైసీపీ పార్టీకి చెందిన యువత టిడీపి తీర్థం పుచ్చుకున్నారు. సుమారు 40 మందికి దామచర్ల జనార్ధన్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 2వ డివిజన్ నేతలు

ఒంగోలు నగరంలోని 2వ డివిజన్‌లోని కేశరాజుగుంట ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు సైకం మార్క్, పాదర్తి వాసు తదితరులు టీడీపీలోకి చేరారు. వారితో పాటు సుమారుగా 50 కుటుంబాలకు దామచర్ల

మిగతా 3లో

# రబీ పంటలకు సాగునీరు అందించరా: యార్లగడ్డ గోపి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: డిసెంబర్ నెల లో సంభవించిన తుఫానుకు నష్టపో యిన రైతాంగానికి నేటి వరకు నష్టప ‘రిహారం అందించకపోవడం విచారక రమని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీ సీ చైర్మన్ యార్లగడ్డ గోపి అన్నారు. ఆదివారం భట్టిప్రోలు లో విలేకరులతో మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటా మని ప్రభుత్వ అధికారు లు,అధికార పార్టీ నాయకులు పొలాల ను విస్తృతంగా పరిశీలిం చివె ళ్లారు. అనంతరం ఎన్యూ మరేషన్ చేయిం చడం జరిగింద న్నారు.జనవరిలో సంక్రా ంతి పండుగ లోపే నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్పుట్ సబ్సిడీ కూడా అంది స్తామని ప్రగల్భాలు పలికారని, జనవరి, ఫిబ్రవరి నెలలు దాటిన నేటి వరకు నష్టపరిహారం వూసే లేదని గోపి విమ ర్శించారు.ప్రభుత్వం ఏమైనా సహాయం చేస్తుందేమో,వచ్చిన పైకంతో,రెండవ పంట సాగు చేసుకు నేందుకు ఉ౦ యోగించుకోవచ్చని ఆశిం చిన రైతు లకు నిరాశే మిగిలిందన్నారు. మొదటి పంట తుఫాను కారణంగా నష్టపోతే, రెండవ పంటగా సాగు చేసినం జొన్న, మొక్కజొన్న పైర్లకు ప్రభుత్వం సాగు నీరు అందించకుండా చోద్యం చూ స్తుం దన్నారు.సాగు చేసిన పైర్లకు పురు గుమ ందు చల్లుకునేందుకు కూడా కాల వల్లో నీరు లేకపోవడంతో ఆటో లలో గ్రామా లలో నుంచి పీపాలతో నీటి ని కొను గోలు చేయవలసి వస్తున్న దని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నార న్నారు.రెండవ పంటకు సాగునీరు ఆధారమని, ప్రభుత్వం ప్రభుత్వ అధికా రులు ఇది గమనించి రెండవ పంటగా సాగు చేసిన మొక్కజొన్న పైరు ను ఆదు కునే విధం గా కాలువలకు సాగునీ టిని విడుదల చేయాలని గోపి డిమాండ్ చేశారు.

## పవన్ కళ్యాణ్ నిర్ణయానికి మద్దతు తెలిపిన బాపట్ల జిల్లా కాపు సంక్షేమ సేన సంఘం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లలో జరిగిన బాపట్ల పార్లమెంట్ కాపు సంక్షేమ సేన సంఘం సమావేశంలో కాపు సంక్షేమ సేన బాపట్ల జిల్లా పార్లమెంటు అధ్యక్షులు మాడసాని బాలాజీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా కాపు సంక్షేమ సేన నూటికి నూరు శాతం జనసేనకు పనిచేస్తుంది. జనసేన,టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవడానికి సహాయపడుతుంది. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆయనకు సహాయ పడే ఉద్దేశంతో కాపు సంక్షేమ సేన ఏర్పడింది. కాపు సంక్షేమ శాఖ ముఖ్య ఉద్దేశం కాపులను ఐక్యత చేసి జనసేన పార్టీకి తోడుగా అండగా నిలబడాలని వివిధ నియోజకవర్గాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు అందరూ కలిసి కాపు సంక్షేమ సంఘం జనసేనకు పూర్తి మద్దతు ప్రకటించి గెలుపుకు కృషి చేస్తామని తీర్మానించడం చేశారు. బాపట్ల జిల్లా యూత్ అధ్యక్షులు కూనపరెడ్డి శ్రీనివాసరావు, వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షుడు, యువత అధ్యక్షులు పాల్గొన్నారు.

## మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ను తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఏబీఎం కాంపౌండ్ లో నివాసముంటున్న వారి ఇంటి వద్దకే నిత్యావసర సరుకుల పంపిణీ జరుగు ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి, బాపట్ల ఎం డి యు వాహనమును తనిఖీ చేసి నిత్యావసర సరుకుల కార్డుదారులకు అందిస్తున్న విధానము, పంపిణీ విధానమును సమీక్షించారు, ఆర్డిఓ జి రవీంద్ర, సంబందిత వార్డ్ వాలంటీర్ కోమట్ల వాత్సల్య తదితరులు పాల్గొన్నారు.

## అప్తా ఆధ్వర్యంలో పేద కాపు విద్యార్థులకు ఆర్థిక సాయం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపం లో ప్రకాశం, బాపట్ల జిల్లాలు చెందిన 170 మంది విద్యార్థినీ విద్యార్థులకు 30 లక్షల రూపాయలు ప్రతిభా పురస్కారాలు రూపంలో ఆర్థికంగా బలహీనమైన వారికి అందించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఉదయ్ శంకర్ మాట్లాడుతూ అతిథులుగా వచ్చినవారు ఆప్త 2008లో ప్రారంభింపబడి నేడు 13000 సభ్యుల సహాయ సహకారములతో వివిధ రంగాలకు చెందిన అవసరార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ తన మదాన్యతను చాటుకుంటుంది. ఉద్యోగులనే వ్యక్తిత్వ వికాసం ఆర్థిక పరిపుష్టి సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు. కేవలం ఉద్యోగం సంపాదించుటకు కాకుండా అనేక మందికి ఉద్యోగాలను ఇచ్చే స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలియజేశారు. సభానంతరం అతిథులకు జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయుడు తాండ్ర సుబ్బారావు సభను ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరవ రామకృష్ణ, డాక్టర్ జగదీష్, రాఘవరావు, జిడుగు సోమయ్య, సత్యనారాయణ, రాఘవ, భాస్కర్ రావు, శ్రీనివాసరావు, గంట అంజిబాబు, వెంకట్రావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పునరావతం కాకుండా రెండు పోలియో చుక్కలు: డాక్టర్ రావూరి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద పోలియో చుక్కల కేంద్రం ఏర్పాటుచేసి ఐదు సంవత్సరాలలోపు వయసు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలను వేసి చిన్నారుల బంగారు భవిష్యత్తును కాపాడుకొనిపోలియో రహిత భారతదేశాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రోటరీ అధ్యక్షులు డాక్టర్ రావూరి వీరరాఘవయ్య అన్నారు. ప్రత్యేకించి మాట్లాడుతూ మహమ్మారి పోలియోను భారతదేశం నుంచి తరిమికట్టామని అయినప్పటికీ అలసత్వం వహించకుండా ప్రతి సంవత్సరం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేసి వ్యాధిని దరిచేరనీయకుండా చేస్తున్నామని భారతదేశ ప్రతి ఒక్క పౌరుడు మేల్కొని ఈ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఉపేంద్ర గుప్తా, కోశాధికారి వేజండ్ల శ్రీనివాసరావు, పల్స్ పోలియో చైర్మన్ ఎస్ రమేష్ బాబు, జాగర్లమూడి.లక్ష్మి,బుర్లె.రామ సుబ్బారావు, సుధీర్ బాబు, జేవీ కృష్ణారావు, కొల్లిపూడి సురేష్, జట్టా శ్రీనివాసరావు, శివరామకృష్ణ, కొత్త ప్రసాదరావు, కాశిం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగులు దిద్దుకున్న షాదీ ఖానాను ప్రారంభించిన కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల అంజుమాన్ ఏ ఇస్లామియా నూతన కార్యవర్గం ఎమ్మెల్యే కోన రఘుపతిని షాది ఖానా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన కోన వెంటనే ఆర్థిక సాయం చేయగా యుద్ధ ప్రాతిపదికన మెరుగులు దిద్ది ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేని ఆహ్వానించారు. బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అంజుమాన్ ఏ ఇస్లామియా కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసి షాది ఖానాను ప్రారంభించారు. ప్రారంభోత్సవ ఆత్మీయ సభలో కోన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మనస్సాక్షిగా ఓటేయాలి. ఈ ఎన్నికల్లో సమర్థతకు పెద్దపీట వేయాలని అన్నారు. బాపట్ల అభివృద్ధి కోసం జరుగుతున్న కృషిలో భాగస్వాములు కావాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అంజుమాన్ ఏ ఇస్లామియా నూతన కార్యవర్గం పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు చేయూత నిచ్చిన రెడ్ క్రాస్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో పాత నందాయపాలెం, కర్లపాలెంలో గౌడపాలెం రెండు చోట్ల అగ్ని ప్రమాద కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత కార్యక్రమాన్ని నిర్వహించింది. పాత నందాయపాలెంలో గోపిరెడ్డి, వీరారెడ్డి, కర్లపాలెంలో కాటూరి వెంకటేశ్వర్లు కుటుంబాలకు తాత్కాలిక గుడారానికి టార్పులిన్ పట్టా, వంట సామాగ్రి, నిత్యవసర సామాగ్రి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీబాపట్ల జిల్లా చైర్మన్ బిఎస్ నారాయణ బట్టు గారి చేతుల మీదగా. కర్లపాలెంలో ఆట్ల రవికుమార్ రెడ్డి చేతులపై పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమ కర్లపాలెం చైర్మన్ పోలీసు రావుఅధ్యక్షత వహించగా, నారాయణ బట్టు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ప్రతినిధి రమణబాబు, సభ్యులు వల్లూరి వెంకటనాథ్. ఆట్ల రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తు కోసం రెండు పోలియో చుక్కలు: కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పాత బస్టాండ్ మున్సిపల్ కాంప్లెక్స్ ముందు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో తాత్కాలిక కేంద్రాన్ని ఎమ్మెల్యే కోన రఘుపతి దంపతులు ప్రారంభించారు. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో రాకుండా తల్లిదండ్రులు 2 పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పిల్లల బంగారు భవిష్యత్ కోసం పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమం లో డియం అండ్ హెచ్ ఓ ఎస్ విజయమ్మ, డి ఐ ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ రామారావు, డాక్టర్ మౌనిక, డాక్టర్ త్రివేణి, సూపర్వైజర్ స్వర్ణలత, హెచ్ వీ సుధారాణి, ఏఎన్ఎమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆదివారం పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు పల్స్ పోలియోచుక్కలు వేయించారు ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయిద్దాం, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం, మన పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలువేద్దాం.అని వివరించారు . ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 100 మందికి ఉచిత బీపీ, షుగర్ వైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత బి పి షుగర్ వైద్య శిబిరం జరిగిం ది.ఈ శిబిరంలో 100 మందికి ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. నెలకు సరిపడా మందులను అందజేసి రోగులకు పలు సూచనలు చేశారు. ,శిబిరంకు వచ్చిన వారందరికీ అన్న ప్రసాదం అందించారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు ,వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరావు ,పెనుమెత్స బాపిరాజు, తునుగుంట్ల లలిత బాబు, శ్రీనివాసరెడ్డి ,దుర్గారావు ,బాజి ,సనక శ్రీనివాసరావు, జిడుగు బాలకోటేశ్వరరావు ,అలపాటి సాంబశివరావు ,తవ్వా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నిజాం పట్నం, మేజర్‌న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన మండల కేంద్రమైన నిజాంపట్నం పాత తాసిల్దార్ కార్యాలయం వెనుక కాలేపల్లి గౌరీ శంకర్ నిర్మించిన అన్నపూర్ణ నిలయం ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించబడుతుందని ఇండియన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఆదివారం తెలిపారు. 18 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాల లోపు వారు అందరూ రక్తదానానికి అర్హులన్నారు. రక్తదానం ఇచ్చే వారికి స్టేట్ మరియు సెంట్రల్ సింబల్ తో వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సర్టిఫికెట్ విద్యార్థుల ఉద్యోగరీత్యా బాగా ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. దయచేసి రక్తం దానం చేసి మరోకరి జీవితాన్ని నిల పెడదాం అని వారు కోరారు.





# టిడిపికి జై.. వైసిపికి గుడ్ బై

**మొదటి పేజీ తరువాయి** జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు నల్లమోతు రమేష్, ద్రాక్షా వలి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**4వ డివిజన్‌లో టీడీపిలోకి ఆర్యవైశ్యులు**

ఒంగోలు నగరంలోని 4వ డివిజన్‌లోని రిక్షాలు బజార్ నందు ఆర్యవైశ్య నాయకులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముకులు గ్రంధి శ్రీనివాస్, గ్రంధి కిషోర్, గుగ్గిళం స్వామి, శికకొల్లు అంకారావు, సోమా శ్రీనులను టీడీపీలోకి ఆహ్వానం పలికారు. సుమారు 100 కుటుంబాలకు జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, షైక్ అల్లా భక్షు, షైక్ అమ్మల్లా, పాతూరి పుల్లయ్య, జింజిపల్లి సంబ శివరావు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తా



**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. తాడేపల్లి అంతపురం నుంచి చేసిన కుట్రలు పర్చూరులో పనిచేయలేదు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దీన్ని అమలు చేయాలని చూసిన జగన్ కు చెమటలు పట్టాయన్నారు. పర్చూరు ప్రజల చైతన్యం ముందు జగన్ కుట్రలన్నీ ఫెయిల్ అయ్యాయన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తుకు ఓటే వజ్రాయుధంగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని జగన్ అరాచకపాలనకు స్వస్తి పలకాలన్నారు. వైసిపి పాలనలోరాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలందరికీ వివరించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు విజన్ అనుభవం అవసరమన్నారు. చంద్రబాబు విజన్ అనుభవంతోనే హైదరాబాదుకు వేసిన బాటలే నేడు ప్రగతి ఫలాలు అందిస్తున్నాయన్నారు. అరాచక పాలనతో మురళి గారు అరాచక పాలనతో రాష్ట్రం అభివృద్ధిలో 10 ఏళ్ళు వెనక్కి వెళ్ళిందన్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో అగ్రగాముగా నిలుపుతాం అన్నారు.నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ఏలూరి నివాళులర్పించారు.

## దాచూరి రామిరెడ్డి మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు గత 8 సంలుగా ప్రతి 2 నెలలకు ఒకసారి నడపబడుచున్న దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం వారి రెగ్యులర్ మెడికల్ క్యాంపును ఆదివారం ఒంగోలు నెల్లూరు బస్టాండ్ దగ్గర డి.ఆర్.ఆర్.యం. మున్సిపల్ హై స్కూల్ నందు జరిగిందని మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి రెగ్యులర్‌గా జరుగుతున్న ఈ మెడికల్ క్యాంపులో డా గోపాళం శివన్నారాయణ, డా బి. హరిబాబు, డా జి. చైతన్య, డా యం. శరత్, డా రవితేజ, డా చాపల వంశి కృష్ట, డా. ఎస్ దీరజ్ బాబు పాల్గొని వైద్య సేవలు అందించారని తెలిపారు. డాక్టర్ చాపల వంశీ కృష్ణ మెడికల్ క్యాంపులో పాల్గొని షుగర్ వల్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. మెడికల్ క్యాంపులో మొత్తం 1590 మంది పేషెంట్‌లు వైద్య సేవలు పొందారని, తర్వాత జరిగే క్యాంపు జూలై 7వ తేదీ జరుగుతుందని, మెడికల్ క్యాంపులో పాల్గొని వైద్య సేవలందచిన డాక్టర్లకి, జయప్రదం చేసిన వాలంటీర్లు అందరికీ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకట్రావు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇంటర్ పరీక్షల ఇన్విజిలేటర్లను రిలీవ్ చేయాలి

### పరీక్షల విభాగపు స్థాయి కమిషనర్ కే.శివకుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రైవేట్ కళాశాలలో పరీక్షలకు ఎనిమిది లెటర్లుగా నియమితులైన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించినట్లు, జిల్లా విద్యాశాఖ అధికారి డి. సుభద్ర తరపున పరీక్షల విభాగపు స్థాయి కమిషనర్ కే.శివకుమార్ తెలిపారు. ఇంటర్మీడి యట్ పరీక్షలకు ఎనిమిది లెటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని చీఫ్ సూపర్ ఆదేశాలు ఇచ్చామన్నారు. తాను నిర్వహించిన పరిశీలనలో చాలామంది ఉపాధ్యాయులు ఎఫ్ఏ 4 పరీక్షలకు సిలబస్ పూర్తి చేయకుండానే ఎస్ ఏ 4 పరీక్షలకు విద్యార్థులను పరిశీలిస్తున్నారని తమ పరిశీలనలో తేలింది అన్నారు. దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఉపాధ్యాయుని కైనా మినహాయింపు లేకుండా తక్షణమే ఇన్విజిలేటర్ల నుండి రిలీవ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి. సుభద్రకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో డిప్యూటీ డిఈవోలు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను వెంటనే తమ పాఠశాలకు రిలీవ్ చేయాలన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

### ఆత్మీయ సమావేశంలో వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణయాదవ్

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జిగా వైసిపి అధిష్టానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తనకు అవకాశం కల్పించరాని వైసిపి శ్రేణులు అందరూ సమన్వయంతో ఆశీర్వదించి గెలిపించాలని అందరి సహకారం సలహాలు సూచనలతో కనిగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని వైసిపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఆదివారం బెంగుళూరు నగరంలో జరిగిన వైసీపీ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో దద్దాల, శాప్ చైర్మన్ బైరెడ్డిసిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా నియోజకవర్గ వైసీపీ ప్రముఖులు ముత్యాలనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డాక్టర్ దద్దాల మాట్లాడారు. రాష్ట్రశాప్ చైర్మన్, యూత్ నాయకులు బైరెడ్డిసిద్దారెడ్డి మాట్లాడుతూ యువకుడు విద్యావంతుడు మంచివ్యక్తి బిసినాయకుడు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను వైసిపి అధిష్ఠానం కనిగిరి నియోజకవర్గ ఇంఛార్జిగా నియమించి నందున వైసీపీ ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా అభిప్రాయబేధాలు లేకుండా దద్దాల గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ బైరెడ్డిసిద్దారెడ్డి, ఇంచార్జి దద్దాల నారాయణయాదవ్, జిల్లా సహకార కేంద్రబ్యాంకు చైర్మన్ వై యం ప్రసాదరెడ్డి(బన్నీ), జడ్పిటిసీలు మేకల శ్రీనివాసులుయాదవ్, గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి,ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవకి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. దళిత బహుజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అంబెడ్కర్ భవనంలో ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు అధ్యక్షతన అంబేద్కర్ వాదుల మహా సభ జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ఈ రోజు పురుషలతోటి సమానంగా జీవిస్తూ ఉన్నారంటే అది అంబేద్కర్ పుణ్యమని అన్నారు. అంబెడ్కర్‌ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. సభకు ముందు ఒంగోలు నగర కబాడి పాలెం నుండి, అంబెడ్కర్ భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సభలో గిరిజన ఐక్య వేదికరాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు దళిత నాయకులు సేవా స్థంబ్ జాతీయ అధ్యక్షులు కందుల నాగేశ్వరరావు, తుల్లిబిల్లి అశోక్, కంకణాల. ఆంజనేయులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, విశ్రాంతడిప్యూటీ కమిషనర్ సదానందం, వెంకట్, సేవా స్తంబ్ నాయకులు మధుసూదన రావు, ఐనంపూడి నరసింహారావు, అంబెడ్కర్ సేవా సమితి అధ్యక్షుడు చవల సురేష్, విద్యార్థి.నాయకులు పైనమ్ నాగరాజులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన తెలుగుదేశంపార్టీని గెలిపించాలి

### – ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో హనుమంతుని పాడుగ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ శంఖారావం సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బూత్ ఇంచార్జ్ గంటా హరినాద్ రెడ్డి టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. అలాగే జగన్ ప్రభుత్వంలో జరిగే అన్యాయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూరేళ్ళ జీవితానికి రెండు చుక్కలు

**మొదటి పేజీ తరువాయి** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 అర్బన్ హెల్త్ సెంటర్స్ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టేలా అన్నీ ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కలను వేయడానికి 1,840 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో 7,700మంది సిబ్బందిని కేటాయించడంతో పాటు 82 మొబైల్ పాయింట్స్, 45 ట్రాన్సిట్ పాయింట్స్ పనిచేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం జరుగుచున్నదని, 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో వాక్సిన్ వేయించాల్సిన బాధ్యత ప్రతీ తల్లితండ్రులపై ఉందన్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లోని ల్యాబొరేటరీను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు చేస్తున్న వైద్య పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జేడి డా.కామేశ్వర ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రాజ్యలక్ష్మి, డిఐఒ డా. పద్మజ, దిపిఎంఓ డా. వాణిశ్రీ, ఎంఓ డా. హిమబిందు, డెమో శ్రీ శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న ఆటో - పలువురికి గాయాలు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూలీలను తీసుకువెళ్తున్న ఆటో అదుపుతప్పి చెట్టును డీకొనడంతో పలువురికి గాయాలయిన సంఘటన ఆదివారం జరిగినది. వివరాలకు మండలంలోని వి.బైలు పంచాయితీ మైలుచర్లకు చెందిన కూలీలు వెలిగండ్ల మండలంలో పనిచేసి తిరిగివస్తుండగా 17మంది కూలీలతో ఉన్న ఆటో మండలంలోని సీఎస్ పురం సమీపంలో రామాపురం స్టేజివద్ద అదుపుతప్పి చెట్టును డీకొనడంతో ఆటోలో ఉన్న పలువురు కూలీలకు తీవ్రగాయాలు కావడంతో వెంటనే గమనించిన స్దానికులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

# ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఎరిక్షన్ బాబు



దోర్నాల,మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం లో ఆర్యవైశ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో యర్రగొండ పాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, గత చంద్రబాబు ప్రభుత్వంలో జరిగిన దేవా లయాల అభివృద్ధి, ఆర్యవైశ్యుల సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో ఆర్యవైశ్యులు ఏకతాటిపై నిలబడి తెలుగుదేశంపార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దోర్నాల మండల ఆర్యవైశ్య నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో 4954 మందికి పిల్లలకు పోలియో చుక్కలు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ పరిధిలో గల మూడు అర్బన్ హెల్త్ సెంటర్లలో 4954 మంది పిల్లలకు ఆది వారం పోలియో చుక్కలను వేశారు ఈ సందర్భంగా డాక్టర్ రమేష్,డాక్టర్ రెబ్బా జాన్ ప్రసాద్,డాక్టర్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ పట్టణంలో 30 కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి పిల్లవాడిని గుర్తించి వారికి పోలియో చుక్కలు అందించామని తెలిపారు రెండు పోలియో చుక్కలు వేయడం వల్ల జీవితాంతం ఆనందమయంగా గడపవచ్చని రెండు పోలియో చుక్కలు నిండు జీవితానికి సుఖమయంగా ఉంటుందని వారు తెలిపారు ఎలాంటి అపోహలు పొందరాదని ప్రతి ఒక్కరి ఆరోగ్యం కొరకై వైద్య సిబ్బంది శ్రమిస్తున్నారని డాక్టర్లు తెలిపారు.

## చావలిలో అగ్ని ప్రమాదానికి పూరీలు దగ్ధం



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: వేమూరు మండ లంలోని చావలి శివారు కొత్తపాలెం గ్రామంలో శనివారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో పూరీల్లు అగ్ని కి ఆహుతయింది.గ్రామానికి చెందిన సిగిరెడ్డి యానాది గృహంలో రాత్రి గం10 ల సమయంలో విద్యుత్ షార్ట్ క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా కాలిపోయింది.ప్రమాదంలో రూ 1.5 లక్షల నగదు,ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతి కాగా,సుమారు రూ 4 లక్షల విలువ గల బంగారం వస్తువులు కాలి బూడిదైపో యాయని బాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు సందర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకుం టామని హామీ ఇచ్చారు.అశోక్ బాబు వెంటగాజుల మోహన్,భాను ప్రకాష్, గాజుల వెంకట కృష్ణారావు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో 97శాతం పూర్తి



కొండెపి, మేజర్‌న్యూస్: మండలంలో 97 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి ప్రేముల అనూష తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో 3748 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయ్యిం చినట్లు చెప్పారు. అయ్యితే 3748 మంది చిన్నారులకు గాను 3642 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగింది అన్నారు. 97 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండలంలో 36 బూత్‌లు కొండపి ఆర్టీసీ బస్టాండ్‌లో ఒక ట్రాన్సిట్ పాయింట్, ఓ మొబైల్ ద్వారా సేవలు అందించడం జరిగింది. మొత్తం 157 మంది ఆరోగ్య, అంగన్వాడీ, వాలంటీర్స్, కొన్ని ప్రాం తాలలో సచివాలయ సిబ్బంది సైతం విధులు నిర్వహిం చారు. కార్యక్రమం లో భాగంగా కొండపి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల బూత్ ను ఎంపీడీఓ నాగమణి పరిశీలించారు. అలాగే శివాలయం వీధిలో జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి అరుణకుమారి చిన్నారులను పరామర్శించారు. కార్యక్ర మంలో వైసీపీ నాయకులు అరికట్ల కోటిలింగయ్య, గొట్టిపాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపుకు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి: అనగాని



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి ఇం టికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయ టమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్ర సాద్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమము మండలంలోని పల్లపట్ల గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి శివ ప్రసాద్ తో పాటు జడ్పీటిసి సభ్యులు, టిడిపి నాయకులు నర్రా సుబ్బయ్య, టిడిపి రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ టిడిపి జనసేన కూటమితో రాబోవు ఎన్నికలలో అత్యంత మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైందన్నారు. జడ్పిటిసి సభ్యులు నర్రాసుబ్బయ్య మాట్లాడుతూ అభివృద్ధిలో పరుగులు తీయాల్సిన మన రాష్ట్రం పరిపాలన లోపం చేత కుంటుపడిందని ఆయన చెప్పారు. మళ్లీ రాష్ట్రం గాడిలో పడాలంటే విజన్ అనుభవం ఉన్న చంద్రబాబు తోనే సాధ్యమని ఆయన చెప్పారు. ప్రజలంతా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు మరకా మునలయ్య, కూచిపూడి మోహన్ రావు, సొంటి శ్రీనివాసరావు, కూచినపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు కేసన ఎల్లార య్య, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అమరావతిలో ఈనెల 9 న జరుగు వికలాంగుల మహాగర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. కర్లపాలెంలోని పిట్ల సేవా సంస్థ కార్యాలయంలో మహాగర్జన కరపత్రంను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి ,వికలాంగులకు 2016 హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలి,వికలాంగుల పెళ్ళికానుక రెండు లక్షల రూపాయలు చదువుతో సంబంధం లేకుండా ఇవ్వాలి, బాపట్ల నియోజకవర్గం లోని కర్లపాలెం మండలంలోని నా ఒక్క దివ్యాంగుల అన్నదమ్ములు అక్క చెల్లెలు పెద్ద వారందరూ కూడా పెద్ద ఎత్తున వెళ్లి అమరావతిలో జరుగుతున్న వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ వి హెచ్ ఎస్ అధ్యక్షులు కంది వెంకటరెడ్డి , కర్లపాలెం మండల వికలాంగుల అధ్యక్షులు జానీ భాష ,కర్లపాలెం వికలాంగుల మండల ఉపాధ్యక్షులు కుంచాల కోటిరెడ్డి, తుమ్మ ప్రభాకర్ రెడ్డి ,విజయ్, జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల జీవితానికి వెలుగు పోలియో చుక్కలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రెండు పోలియోచుక్కలు చిన్నారుల జీవితాలకు వెలుగులు నింపుతాయని మండల పరిషత్ అధ్యక్షురాలు దాపూరి వెంకట లలితమల్లేశ్వర రావు,జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ,గ్రామ సర్పంచులు ధారా రవికిరణమయిచన్నయ్య,మాచర్ల రామకోటేశ్వరరావు లు అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీపీ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు ఎంపీపీ పోలియో చుక్కలు వేసి మాట్లాడుతూ తల్లితండ్రులు తప్పనిసరిగా ఐదు సంవత్సరాలలోపు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని,ఈ పోలియో చుక్కలు వేయడం వలన చిన్నారులకు పోలియో సంబం ధిత వ్యాధులు రాకుండా కాపాడు కోగలమన్నారు. తల్లితండ్రులు తప్పనిసరిగా తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.తల్లిదండ్రుల సహకరించి పోలియో మహమ్మారిని పారద్రోలుదామని సమాజ హితైషులు,ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఆయా గ్రామ సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు,వెల్లటూరుఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది,ఆశా, అంగన్వాడీలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నందిరాజుతోట లో శ్రీ మహాశివరాత్రి మహోత్సవములు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: శ్రీ మహాశివరాత్రి మహోత్సవములు బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత ఓంకార బ్రహ్మ లింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం నుండి శుక్రవారం వరకు మహాశివరాత్రి మహోత్సవములు జరుగుతాయని తెలిపారు. నిన్న ఉదయం 12 ద్వాదశ జ్యోతిర్ల ప్రజ్వలన, తదుపరి ద్వాద దశాక్షరి మహామంత్ర, నామో చరణ, మహామంత్ర యజ్ఞము ప్రారంభించారు.శు క్రవారం మహాశివరాత్రి రోజున శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం, రాత్రి 10 గంటల కు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, లింగోద్భవ కాలం వరకు జరుగును. తదుపరి స్వామి వారి కళ్యాణం జరుగును. మహాశివరాత్రి మహోత్సవ సందర్భంగా యావన్మంది భక్తులకు తీర్థ ప్రసాదం వినియోగము, అన్నప్రసాదవితరణ స్వామి వారి గ్రామోత్సవం జరుగును భక్తులు పాల్గొన వలసిందిగా నందిరాజుతోట భక్త సమాజం వారు కోరారు.ఈ కార్యక్రమంలో మరీది వెంకటేశ్వరరావు, మేక కొండలరావు, పడమటి రాజా, కర్పూరపు రామారావు, కటికం సుబ్బారావు గురుస్వామి భక్తులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో పరిశుభ్రత మరింత అవసరం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మనం - మన గ్రంథాలయం కార్యక్రమంలో భాగంగా దేశాయిపేట గ్రంథాలయంలో గ్రంథ పాటకురాలు ధనమ్మ ఆధ్వర్యంలో గ్రంధాలయ ఆవరణ, గ్రంధాలయంలో స్వీపర్ సహకారంతో ఈ నెల మొదటి శనివారం శుభ్రపరచడం జరిగింది. తదుపరి బుక్స్ పేపర్లు సర్దించడం జరిగింది. ఈ సందర్భంగా ధనమ్మ మాట్లాడుతూ గ్రంథాలయం కు వచ్చిన వారికి చదువుకోవడానికి ప్రశాంతతతో పాటు పరిశుభ్రత ఉండేలా చేయడం కోసమే ఈ మా ప్రయత్నం అని అన్నారు.

## పోలియో చుక్కలు పిల్లల ఆరోగ్యానికి చాలా అవసరం



రేపల్లె, మేజర్‌న్యూస్: పోలియో చుక్కలు పిల్లల ఆరోగ్యానికి చాలా అవసరం అని అరవపల్లి గ్రామ సర్పంచ్ లోయ బాబు నాంచారయ్య అన్నారు ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారం భించి అనంతరం ఆయన మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయడం వల్ల పిల్లలను అంగవైకల్యం నుంచి దూరం చేయవచ్చు అని తద్వారా గ్రామాలలో అంగవైకల్యం నిర్మూలనకు కృషి చేసినట్లు అవుతుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి అంగవైకల్య బారిన పడకుండా పిల్లలను దూరం చేయాలని కోరారు.

## రెండు చుక్కలతో పోలియో రహిత సమాజం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: రెండు చుక్కల తో పోలియో రహిత సమాజంను నిర్మి ద్దామని గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి అన్నారు.కర్లపాలెం పంచాయతీ పరిధిలోని గ్రామ కచేరిలో పోలియో చుక్కల కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం పద్మావతి, అంగన్వాడీ కార్యకర్తలు కె.వసంతకు మారి ,డి.అనురాధ ,ఎం.దేవకృప ,ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

## బరి తెగించిన బైక్ రేసర్లు

వేటపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు వేట పాలెం ఎస్సై జి.సురేష్ ఆధ్వర్యంలో నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. అయినా ప్రజ లు అప్రమత్తత కోల్పోతున్నారు. యువత బైక్‌లపై జోరుగా షికార్లు కొట్టడం పరి పాటిగా మారింది. ఆదివారం పొట్టి సుబ్బ య్య పాలెం వెళ్లే రహదారిపై బైక్ రేసర్లు తమ జోరు కొనసాగించారు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై వారిపై మెరుపు దాడి చేయగా వాహనదారులు పరారీ కాగా ఏడు ద్విచక్రవాహనాలు స్వా ధీన పరుచుకుని పోలీస్ స్టేషన్‌కు తరలి ంచారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## గుంటి గంగలో భక్తులు సందడి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రం అయిన గుంటి గంగమ్మ తల్లి దేవస్థానంలో భక్తులు సందడి వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు మహిళలు పొంగళ్ళు పెట్టీ ధ్వజస్తంభం వద్ద కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారి విజయ లక్ష్మీ అమ్మవారిని తెల్లవారి జాము నుంచి అభిషేకాలు అర్చనలు చేసి నిమ్మకాయ దండలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోసనా గురు బ్రహ్మం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## 5న బీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ అధ్యక్షులతో బీసీ సెల్ నాయకులతో బి.ఎన్.విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ ఎదురు జరిగే టీడీపీ జయహో బిసి భారీ బహిరంగ సభను కార్యక్రమంను జయప్రదం చేయండి అని సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ నాయకులకు పిలుపునిచ్చారు.

## సగులేరు కాల్వ సమస్యపై నాగార్జున రెడ్డి ప్రత్యేక దృష్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రంలో సమస్యల పరిష్కారానికై వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి నడుం బిగించారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్న మాటకు నిదర్శనంగా తన సొంత నిధులు వెచ్చించి సగిలేరు కాలువలో పెరిగిన చిల్ల చెట్లను జెసిబిలతో తొలగించి తక్షణ పరిష్కారం చూపారు. సగిలేరు ముంపు పరివాహక ప్రాంత ప్రజల సమస్యను శాశ్వతంగా అతి త్వరలో పరిష్కరిస్తానని కుందూరు నాగార్జున రెడ్డి తెలియజేశారు. గిద్దలూరు నియోజకవర్గ సమస్యల పరిష్కారమే తన ఎజెండా అని సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడైనా ముందుంటానని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వెనుకాడబోనని గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు.

## 91 శాతం పోలియో చుక్కలు



నగరం, మేజర్‌న్యూస్ : మండలంలోని ధూళిపూడి పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు 91 శాతం పూర్తి చేశారు. ఆదివారం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాధిక్ మొహమ్మద్ నగరం, పెద్దవరం సచివాలయాల్లో తనిఖీ చేశారు. మొత్తం 2234 మంది చిన్నారులుండగా 2046 మందికి పోలియో చుక్కలు వేశారు. మిగిలిన 188 మందికి 4,5 తేదీల్లో వేయనున్నట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ నజీలపర్విన్, డాక్టర్ ఆర్. జాన్ ప్రసాద్, సిహెచ్ఓ సందిపోగు బాబురావు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో బాపట్ల ఎన్జీవో హోమ్ లో ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం ఓటర్ చైతన్యం, రాష్ట్ర కళా యాత్ర -ఆలోచింపజేసింది. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఓటర్ల ప్రజాస్వామిక చైతన్యాన్ని పెంచేటందుకు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర కళాయాత్ర బాపట్ల పట్టణంలోని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి కళాకారులు ప్రదర్శించిన పలు కళారూపాలు -పాటలు, అభినయ గీతాలు నాటికలు, నృత్యాలు, గజల్స్ సంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆలోచింపజేశారు. ఈ సాంస్కృతిక ప్రదర్శనలో ఓటే నీ ఆయుధం, ఓటరు ఎమ్మెల్యే ఏకాంబరం, ఎన్నికల్లో మందు మహిమ, ఎన్నికల్లో ధన ప్రభావం వంటి పాటలు సవికులను విశేషంగా ఆలోచింపజేశాయి. ఈ సందర్భ



ంగా జరిగిన సభలో బాపట్ల ఆహ్వాన కమిటీ తరపున డాక్టర్ పిసి సాయిబాబు, కోట వెంకటేశ్వర రెడ్డి అధ్యక్ష కార్యదర్శులుగా కళాబృందాన్ని స్వాగతించారు. సభా కార్యక్రమంలో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక ప్రయోగశాలగా మారింద న్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తమ పార్టీకి సైన్యం అని ప్రస్తుత ప్రభుత్వాధినేతలు చెప్పడం అభ్యంతరకరమన్నారు. ఎన్నికల అవకతవకలపై ఎన్నికల ప్రక్రియలో జరిగే చెడులపై అవసరమైతే న్యాయస్థానాలకు వెళ్లి రాజ్యాంగపరమైనటువంటి న్యాయాన్ని సాధిస్తామన్నారు. ఈ కళాబృందం రంగం రాజేష్ నేతృత్వంలో 16 మంది కళాకారులు అనేక కళా రూపాలతో ప్రజాస్వామిక చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విజయకుమార్,డాక్టర్ బి శరత్ బోస్, బాషా, గండూరి వీరబ్రహ్మం, కరణం రవీంద్ర బాబు, వై భాస్కరరావు,జి రాజారావు, ఖలీలుల్లా ఖాన్, ఎల్లమందరెడ్డి,నాగ వీరభద్రాచారి జివి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన విజయవాడ రీజియన్ హోంగార్డ్స్ ఇంచార్జ్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన విజయవాడ రీజియన్ హోంగార్డ్స్ ఇన్ చార్జ్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్. సాధారణ బదిలీల నేపథ్యంలో విజయవాడ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ గా పనిచేస్తున్న కె.వి.ప్రేమజిత్ ని విశాఖపట్నం హోంగార్డ్స్ కమాండెంట్ గా బదిలీ అయ్యారు. ఈ నేపద్యంలో కర్నూలు రీజియన్ కు హోంగార్డ్స్ కమాండెంట్ గా పనిచేస్తున్న ఎం.మహేష్ కుమార్ కి విజయవాడ రీజియన్ కు కూడా హోంగార్డ్స్ కమాండెంట్ గా అదనపు బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ నేపధ్యంలో ఎం.మహేష్ కుమార్ విజయవాడ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ గా అదనపు బాధ్యతలను స్వీకరించారు.అనంతరం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు, తదుపరి జిల్లాలోని హోంగార్డ్స్ యొక్క సేవలు ఇతర విషయాల గురించి చర్చించారు.



# గూడవల్లి లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో ఆదివారం మండలంలోని గూడవల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు కలిసి గౌడ పాలెం రామ్ మందిరం నుండి ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు వివరిస్తూ పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంచుతూ ఇంటింటికి తిరుగుతూ గ్రామాల్లోని టిడిపి నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడుపు కుమార్ స్వామి, కేసరి రామకృష్ణ గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు దుళ్ళ సురేష్, ఉపాధ్యక్షులు పృథ్వి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, గ్రామ పార్టీ అధ్యక్షులు గోగినేని సీతారామయ్య, గ్రామ మాజీ సర్పంచ్ వీరంకి సాంబశివరావు, మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొట్టిపాటి వెంకట్, ఆలపాటి మహీధర్, ఆలపాటి వెంకటసుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జిలు ఎం ఆర్ కె మూర్తి, ఉయ్యూరు శివకృష్ణ, ఈ ఊరి దుర్గాప్రసాద్, నాగుల పున్నారావు, మండవ తాతాజీ, సోమయ్య, గాదే సాంబశివరావు, ఈ ఊరి కృష్ణారావు, దాసరి రమణ మాస్టర్, తాతా సీతయ్య, సొంటి కోటయ్య, సొంటి సుబ్బయ్య, దివి శ్రీనివాసరావు, అద్దంకి బుజ్జి, అద్దంకి భారతి, సొంటి నాగరాణి, మాజీ సర్పంచ్ ఆలపాటి వెంకటలక్ష్మి, నిరంజన్, పాగోలు కోటేశ్వరరావు, షేక్ సలాం, షేక్ వలి, షేక్ బాజీ, అన్నపురెడ్డి సాంబశివరావు, దాసర లక్ష్మీ పవన్ కళ్యాణ్, లంకెన్ శెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత కోలాహలంగా జరిగింది.1973-74 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పాఠశాలలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులను,కలుసుకొని,గత స్మృతులను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా ఒకరినొకరు వారి వారి జీవిత విశేషాలను,ప్రస్తుతం చేసే వ్యాపార, ఉద్యోగ వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కొణతం నాంచారయ్య,షేక్ లాల్జాన్,పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరావులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మాలను రామనాథ రామకృష్ణ,బొలిశెట్టి శ్రీనివాస రావు,లక్కరాజు రాధాకృష్ణమూర్తి,ఎం మోహన రావు, ఆత్మూరి వాలేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.



## తాడిచెట్టు మీద నుండి పడి యువకుడు మృతి

చెరుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కనగాల గ్రామానికి చెందిన బెల్లంకొండ సుబ్రహ్మణ్యం(42) ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి కిందపడి ఆదివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ పంపించిన ఆర్థిక సహాయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు శివకృష్ణ, రాము, పి. కుమార్ స్వామి, తాత ఏడుకొండలు, కేసాని రామకృష్ణ గౌడ్, నాగుల పున్నారావు, పేరం శంకర్, తాతా సీతయ్య, మేక రాజేష్ కన్నా, షేక్ సిలార్ తదితరులు పాల్గొన్నారు.



## పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**- ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు**



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐదు సంవత్సరాల లోపు వయసు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. అంగవైకల్యము లేని బంగారు భారతదేశాన్ని నిర్మించడంలో పాత్రులు కావాలని ఆకాంక్షించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయటానికి తమ శాయ శక్తులా కృషి చేస్తున్న నల్లమోతు వారి పాలెం సచివాలయం సిబ్బందిని, ఏ ఎన్ ఎం ఆశా వర్కర్లను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని అభినందించారు.

## పొగాకు బ్యారన్ దగ్ధం



కొండపి, మేజర్‌న్యూస్: ప్రమాదవశాతు మంటలు అంటుకొని పొగాకు బ్యారన్ దగ్ధం అయ్యిన సంఘటన మండలంలోని నెన్నూరుపాడులో ఆదివారం చోటు చేసుకొంది. కొండపి అగ్నిమాపకధికారి వెంకట్రావు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మారెడ్డి పిచ్చిరెడ్డి కి చెందిన బ్యారన్ పొగాకును క్యూరింగ్ చేస్తున్న సమయంలో పొరపాటున పొగాకు అల్లిపెట్టిన కర్ర జారీ మొద్దు గొట్టంపై పడింది. దాంతో దట్టంగా పొగలు వ్యాపించి, మంటలు ఎగిశాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కొండపి అగ్నిమాపక కేంద్రానికి సమా చారం అందించారు. సమాచారం అందు కున్న కేంద్రధికారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు లోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.1.90 లక్షలు ఆస్థి నష్టం జరిగి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బీసీ నాయకులతో బిఎన్ సమావేశం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, బీసీ సెల్ నాయకులతో సంతనూతలపాడు



మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ గుంటూరు జిల్లా నాగార్జున యూని వర్సిటీ ఎదురు జరిగే టీడీపీ జయహో బిసి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, నాలుగు మండలాల అధ్యక్షులు గొట్టిపాటి. రాఘవరావు, మండవ జయంత్ బాబు, మద్దినేని హరిబాబు, వేల్పుల శ్రీనివాసరావు, అవనిగడ్డ శేసయ్య, నర్రా నాగరాజు, కంకణంపాటి. బుజ్జి, పరాల శ్రీనివాసరావు ,అనిల్, మండవ గోపి తదితరులు పాల్గొన్నారు.

## 5న జయహో బీసీ రాష్ట్ర స్థాయి సదస్సు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయి జయహో బిసి బహిరంగ సభ ఈ నెల 5వ తేదీన మంగళ గిరి సమీపంలో గల నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరుగుతుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బిసి ఫెడరేషన్ చైర్మన్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర




ఆదేశాల మేరకు 5వ తేది మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర స్థాయి జయహో బిసి బహిరంగ సభ జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు హాజరు కానున్నారని తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని రాష్ట్ర కమిటీ మెంబర్లు, సాధికారక మెంబర్లు, బీసీ సెల్ నియోజవర్గ నాయకులు వివిధ కమిటీలో ఉన్న నాయకులు హాజరై సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్ టి.లక్ష్మి నారాయణ బాబు, టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియోజవర్గ కన్వీనర్ పూరిమెట్ల యల్లయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పఠాన్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పని ముఖ్యమంత్రి జగనన్న

### - ఎన్నికల ప్రచారంలో బూచేపల్లి

దర్శి, మేజర్‌న్యూస్: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు ను నెరవేర్చిన ఘనత మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి జగనన్న కే దక్కుతుంది అని నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో మన ఊరు మన శివన్న ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్



రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పలు పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. పేద ప్రజలు అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి జగనన్న అని అన్నారు. జడ్. పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వైకాపా తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. మహిళా సాధికారత కు వైకాపా ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు. మహిళ లకు ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళాల ఋణాలను మాపి చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకుంటూ.. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ..

### - ఇంటూరి నాగేశ్వరరావుకు పెరుగుతున్న ప్రజాదరణ
### - 31వ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాల పంపిణీ



కందుకూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ముందుకు వెళుతున్నారు. కందుకూరు పట్టణంలో నిరంతరంగా కొనసాగిస్తున్న బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఏ ఇంటికి వెళ్లినా, ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తూ మద్దతు తెలియజేస్తున్నారు. పట్టణంలోని 31వ వార్డు కోవూరు రోడ్ లోని సాయి నగర్ లో ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఏ విధంగా ఉందో మీ అందరికీ తెలుసు. ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు రావు. ఆదాయం సృష్టించడం చేతగాక, అప్పులు తెచ్చి బండి లాగిస్తున్నారు. ఆ భారం అంతా మన పైన, మన బిడ్డల పైన పడుతుందన్న విషయాన్ని గమనించండి. ఈ దుర్మార్గుడిని సాగనంపితే గాని మన రాష్ట్రం బాగుపడదు అని నాగేశ్వరరావు అన్నారు.

**కందుకూరులో ఏమైనా అభివృద్ధి కనిపించిందా ?**

కందుకూరులో నాలుగున్నరఏళ్లలో ఏమైనా అభివృద్ధి కనిపించిందా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. ఏడాదిన్నర క్రితం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఆ నిధులు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారు. దాదాపు 75 కోట్లకు జగన్ హామీలు ఇచ్చి, కందుకూరు జనాన్ని మోసం చేశారు. అలాంటప్పుడు వైసిపికి మరోసారి ఎందుకు ఓటు వేయాలో ప్రజలే ఆలోచించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకృష్ణ, చుంచు వేణు, గుమ్మల్ల మాల్యాద్రి, జమ్మూ వెంకట చైతన్య, నాటకం శంకర్, సవిడిపోయిన వెంకటకృష్ణ, పీలా శ్రీనివాసులు, సవిడిబోయిన సాయి, రావెళ్ల వెంకటేశ్వర్లు, పంది యానాది నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు వేణు, చుండూరి శ్రీనివాసులు, షేక్ సలాం, షేక్ రూబీ, పులి నాగరాజు, ముప్పవరపు వేణు, షేక్ మమ్ముషా, మచ్చు మనోహర్, గుమ్మ శివ, ఒరుగంటి రామ్మూర్తి, గొల్లప్రోలు కొండలు, శేఖర్ లింగాబత్తిన మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసింది ఎవరు?

### - 9 వార్డులో ఇంటింట ప్రచారం - ఇంటూరి సౌజన్య

కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి రాజధాని లేకుండా ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి ద్రోహం చేసిన విషయాన్ని అందరూ గుర్తు చేసుకోవాలని బిడ్డల భవిష్యత్తుకోసం తెలుగుదేశంపార్టీకి మద్దతు ఇవ్వాలని టిడిపి కందుకూరునియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి



ఇంటూరి సౌజన్య కోరారు. పట్టణంలోని 9వ వార్డు ఆది ఆంధ్ర కాలనీ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు సౌజన్యను ఘనస్వాగతం పలికారు. మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని, చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా, ఇంటూరి నాగేశ్వరరావు ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మనకు, మన బిడ్డలందరికీ మంచి జరుగుతుందని అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి ద్రోహం చేసిన విషయాన్ని అందరూ గుర్తు చేసుకోవాలన్నారు. ఈసారి కందుకూరులో తెలుగుదేశం పార్టీ తప్పక విజయం సాధిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు చేవూరి



రమేష్ బాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డులోని మహిళలు, పట్టణ మహిళా కమిటీ సభ్యులు, వార్డు నాయకులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, ఇమ్మానియేల్, పర్సు నాగేశ్వరరావు, మద్దాలి రమేష్ చదలవాడ దశరథ, పర్సు కోటయ్య, గోచిపాతల కొండయ్య, వంకాయలపాటి కోటేశ్వరరావు, చదలవాడ దావీదు, చదలబాట శీను, ఉచ్చులూరి సుబ్బారావు, చదలవాడ సురేంద్ర, దామా మల్లికార్జున, ధామ కోటేశ్వరరావు, ఆలా ప్రసాద్, కంచర్ల గోపి, అత్తోట మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు..

## 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న కనుమల్ల, సోమరాజు పల్లి పంచాయతీల నుండి ఆదివారం 30 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



సోమరాజు పల్లి పంచాయతీకి చెందిన రతమ్మ, రుతంబి, ఖాదర్ వి, బీబీజాన్, పుష్ప, విజయలక్ష్మి, చక్రవర్తి, రాజమ్మ వీరికి చెందిన 10 కుటుంబాలు చిన కనుమల్ల పంచాయితీకి చెందిన చిరు తోటి సిద్ధార్థ, మెండ సుబ్రహ్మణ్యం, మెండ ఉపేంద్ర, మెండ నవీన్, గుంటకల్ రవీందర్, చొప్పర సందీప్, చొప్పర శ్రీకాంత్, కస్మర్తి రాజేష్, దుగ్గిరాల వినీల్, చొప్పర సందీప్, చొప్పర వెంకటేష్, వీరికి చెందిన 21 కుటుంబాలకు డోల బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకు కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ మంత్రి సురేష్‌చే ప్రారంభం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పేదలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ఆదివారం సింగరాయకొండలో కొండెపి నియోజ కవర్గంలోని ఆరు మండ లాలలో జరుగుమల్లి మండలంలో మండల వైసీపీ కన్వీనర్ మండల ఉపాధ్యక్షులు బత్తిన మదన్ మనోహర్ దుంప అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇలా పట్టాల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిములపు సురేష్ బాబు చేతుల మీదగా ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## నేడు బొల్లా మాల్యాద్రి చౌదరి ప్రథమ వర్ధంతి వేడుకలు

### - హాజరుకానున్న ప్రముఖులు

పామూరు, మేజర్‌న్యూస్: కష్టమొస్తే నేనున్నానంటూ కార్యకర్తలకు భరోసా ఇచ్చిన మాజీ జడ్పీటీసీ సభ్యులు మండల జన హృదయ నేత దివంగత బొల్లా మాల్యాద్రి చౌదరి(బిఎంసి) ప్రథమ వర్ధంతి వేడుకలు నేడు పట్టణంలో భారీగా నిర్వహించనున్నారు. ప్రధమ వర్ధంతి వేడుకలకు ప్రముఖులు హాజరుకానున్నారు.



# అభివృద్ధి చేసే వారిని ఆదరించండి

## కొత్తూరులో 26 కుటుంబాలు, ఇద్దరు వాలంటీర్లు చేరిక

### మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఏ నాయకుడు అయితే అభివృద్ధి చేస్తాడో అలాంటి నాయకుడుని గెలిపించుకుంటే అన్ని విధాలా అభివృద్ధి జరుగుతుందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని కొత్తూరులో 26 కుటుంబాలు ,ఇద్దరు వాలంటీర్లు వైసీపిని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లా డుతూ అభివృద్ధి చేయాలన్న ఆకాంక్షతో పాటు సంకల్పం ఉంటేనే అది సాధ్యం అవుతుందన్నారు. ఉగ్రనరసింహారెడ్డి అనే వాడు రాజకీయమైనా వదిలేస్తాడు కానీ పక్క నియోజకవర్గంలోకి వెళ్లడు అని తెలిపారు. ఈ గడ్డ మీదే పుట్టా...ఈ గడ్డను అభివృద్ధి చేయాలన్న ధ్యేయంతోనే అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తూనే ఉన్నానని చెప్పారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి జగన్మోహన్ రెడ్డికి ఓటు వేస్తే ప్రజలను అన్ని రకాలుగా మోసం చేశాడని పేర్కొన్నారు. సొంత చెల్లిని, బాబాయి లకే న్యాయం చేయలేనివాడు ప్రజలకేమి న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. ముందుగా కొత్తూరు అభయాంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు చేసిన అనంతరం టీడీపీ శ్రేణులతో కలసి ర్యాలీగా వెళ్లి కొత్తూరులో ఏర్పాటు చేసిన చేరికలు సమావేశంలో పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో మడతల దశరథ రామిరెడ్డి, సంగటి గోపి రెడ్డి, గుడిపాటి మురళీమోహన్ రెడ్డి, కోడూరి శివరామిరెడ్డి, గోపిరెడ్డి సుధాకర్ రెడ్డి, అచ్చాల బ్రహ్మారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, దేవిరెడ్డి రమణారెడ్డి, మడతల కృష్ణారెడ్డి, తమ్మనేని కొండారెడ్డి, గంజ శ్రీనివాసులు రెడ్డి, వీరారెడ్డి అమ్మిరెడ్డి, అరవింద రెడ్డి, కర్నాటి రమణారెడ్డి, అచ్చాల రాము రెడ్డి, తమ్మనేని అయ్యప్ప కొండారెడ్డి, భూమిరెడ్డి వెంకటయ్య, చిన్న ఉస్తుమూరి, చిన్న చెన్నారెడ్డి, తమ్మనేని నరసింహారెడ్డి, ఎర్రముద్దల చిన్న కృష్ణారెడ్డి, తమ్మనేని రవీంద్రరెడ్డి (వాలంటీర్) వెంకటరెడ్డి (వాలంటీర్), నరాల వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, రాగిపిండి రాయుడు, పిచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

# రసవత్తరంగా ముగిసిన మాగుంట టి 10 ప్రకాశం క్రికెట్ టోర్నమెంట్






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పిసిఎల్ (ప్రకాశం క్రికెట్ లీగ్ - మాగుంట) టోర్నమెంట్ రసవత్తరంగా ముగి సింది. గత నెల 29వ ఒంగోలులో పి.వి.ఆర్. మునిసిపల్ బాయ్స్ హై స్కూల్ ఆవరణలో టి 10 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం వరకు నిర్విరామకంగా కొనసాగింది. విజేతలకు నిలిచిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ టోర్నమెంటులో మొదటి విజేతగా దర్శి రైడర్స్ నిలిచారు. బహుమతి క్రింద రూ. 1,00,000, క్రికెట్ కిట్, రెండవ విజేతగా నిలిచిన రాయవరం ఎక్స్ఐ(మార్కాపురం) టీంకు ద్వితీయ బహుమతి క్రింద రూ. 50,000, క్రికెట్ కిట్, బెస్ట్ బాట్స్ మాన్‌గా నిలచిన చిన్న మసీద్ టీంకు చెందిన రవి కి రూ. 5,000, బెస్ట్ బౌలర్‌గా చిన్న మసీద్ టీంకు చెందిన ఇమ్రాన్ తాహిర్‌కు రూ. 5,000, బెస్ట్ ఫీల్డర్‌గా నిలిచిన దర్శి రైడర్స్ కు చెందిన మహేష్‌కు రూ. 5,000, మాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన దర్శి రైడర్స్‌కు చెందిన నజీర్‌కు రూ.5,000 నగదు బహుమతులను మాగుంట రాఘవరెడ్డి తరపున ఈరోజు బెల్లం సత్యనారా యణ, తాతా ప్రసాదు, లాయరు యత్తం కొండారెడ్డి, లాయరు మల్లికార్జునరెడ్డి, ఆత్మకూరి బ్రహ్మయ్య, కొర్రపాటి శ్రీనివాసరావులు చేతుల మీదుగా ప్రదానం చేశారు.

ఇదే విధంగా మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది టి 10 క్రికెట్ (మ్యాచ్ బాల్) టోర్నమెంటు నిర్వహించబడడంతో పాటు విజేతలకు ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ నిర్వ హించు టోర్నమెంట్లలో అవకాశం కలుగజేయ బడునని తెలియజేశారు.

# తీర ప్రాంతంలో శ్రీరామ్ హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు

## శ్రీవాణి విద్యానికేతన్‌లో వైద్య శిబిరానికి విశేష స్పందన



ఒంగోలు, కొత్తపట్నం, మేజర్ న్యూస్: శ్రీరామ్ సూపర్ స్పెషా లిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ చాపల వంశీకృష్ణ సహకారంతో కొత్తపట్నంలో మొదటి ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ ఆవరణలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు సుమారు 70 మంది రోగులు ఉచితంగా వైద్యాన్ని, సలహాలు, సూచనలను పొందారు. ఉచిత వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్ళు, నరములు, స్త్రీల సమస్యలు, గర్భిణీ స్త్రీల సమస్యలు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ సమస్యలు, దగ్గు, నెమ్ము, ఆయాసం, ఛాతి, ఊపిరితిత్తులు, చిన్న పిల్లలు, ఇయర్ టి, దంత సమస్యలు, బిపి, షుగర్, థైరాయిడ్, ఫిజియో థెరపి సమస్యలు, మొదలగు అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఈసీజి, గుండె పరీక్ష, బిపి, షుగర్, యూరిక్ యాసిడ్, పాదాల నరాల స్పర్శ పరీక్ష, పల్స్ ఆక్సీ మీటర్ పరీక్షలు ఉచితంగా చేసి అందరికీ మందులు ఉచితంగా అందజేశారు. ఈ మల్టీ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. హరి కృష్ణ ప్రసాద్ యర్రు, సాధారణ వైద్యులు డా. కొప్పోలు సౌమిత్ర పల్లవ్ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో కొత్తపట్నం శ్రీవాణి విద్యానికేతన్ కరెస్పాండెంట్ చాపల కోటేశ్వరరావు, వినుకొండయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని కొత్తపట్నంలో విద్య వైద్య రంగాలలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ చాపల వంశీ కృష్ణ దంపతులని అభినందించారు. స్వగ్రామం కొత్తపట్నంలో సొంత ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి నెల మొదటి ఆదివారం జరిగే ఈ ఉచిత వైద్య శిబిరం తిరిగి ఏప్రిల్ నెల మొదటి ఆదివారం 7వ తారీకున శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ లో నిర్వహించనున్నట్లు డా. చాపల వంశీ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర కుమార్ వర్మ, ప్రదీప్ వర్మ, పట్టపు ప్రకాశం, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, చిరంజీవి, రవి, నాగరాజు, సూపర్వైజర్ కొక్కిలిగడ్డ శ్రీను, మాల్యాద్రి, పున్నయ్య, గ్రామ ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 8న జరిగే శివరాత్రి ఉత్సవాలకు నాగార్జునరెడ్డికి ఆహ్వానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల కమిటీ, కృష్ణంశెట్టిపల్లి భీమ లింగేశ్వర దేవస్థానం వారు గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కుందూరు నాగార్జునరెడ్డిని కలిసి సన్మానించి ఈనెల 8న జరిగే శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించారు.

# వైఎస్ఆర్ నుంచి టిడిపిలో భారీ చేరికలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో వైఎస్ఆర్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో వలసలు ప్రారంభమైన ఆదివారం నాడు మండల పరిధిలోని రామ గోపాలపురం గ్రామంలో సర్పంచ్ బొబ్బ ఇంద్రభూపాల్ రెడ్డి దేవి రెడ్డి రామిరెడ్డి 70 కుటుంబాలు వైయస్సార్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ముఖ్యంగా గ్రామాల్లోని మహిళలు అధికంగా పాల్గొని పార్టీ కండువాను వేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రైతు అధ్యక్షులు భూపాల్ రెడ్డి, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, ఆ గ్రామ టిడిపి అధ్యక్షులు బొబ్బ తిరుపతిరెడ్డి, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు వేలాది మంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో కేపీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని చిన్న మార్కెట్ దగ్గర ఉన్న యస్.యస్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం అనే సమావేశానికి ముఖ్య అతిథిలుగా గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు సమన్వయకర్త కుందూరు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి గిద్దలూరు నియోజకవర్గ ప్రజల అభిమానం వెల కట్టలేనిది, అందులోనూ ఆర్యవైశ్యలది నాకెప్పటికి ప్రత్యేకం. రాష్ట్ర అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నుంచి ఎమ్మెల్యే పోటీచేస్తున్న, గిద్దలూరు నుంచి కుందూరు నాగార్జున రెడ్డి పోటీ చేస్తున్నారు.

**మా ఇద్దరికి పరస్పర తోడ్పాటు అవసరం...**

ఆర్యవైశ్య నాయకులకు, కార్యకర్తలకు నాగార్జున రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటాడు, నామి నేటెడ్ పదవులకు కూడా కేటాయింపు ఉంటుంది, మనమందరం కుందూరు గెలుపుకు కృషి చెయ్యాలి. కుందూరు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాంబాబు బిజీ షెడ్యూల్ ఉండి కూడా నాకోసం గిద్దలూరుకి వచ్చినందుకు ధన్యవాదములు. ప్రతి ఒక్క ఆర్యవైశ్య కుటుంబానికి అండగా ఉంటా, రాజకీ యంగా మీ గౌరవాన్ని పెంచుతా ఈ కార్యక్రమంలో శివపురం సురేంద్ర, కోట నరసింహులు, బాదం గోపాల్, పరుచూరి నాగేశ్వరరావు, గర్రె సుబ్బారావు పోలేపల్లి శివ, దమ్మల జనార్ధన్ పలువురు కౌన్సిలర్లు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

## 37వ డివిజన్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్ లక్ష్మీ





ఒంగోలు, మేజర్‌న్యూస్: సంవత్సరాలు లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని 39వ డివిజన్ వైసీపి కార్పొరేటర్ గోలి లక్ష్మీ సూచించారు. ఆదివారం డివిజన్ పరిధిలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డివిజన్ లో ప్రతీ చిన్నారి తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## పోలియో చుక్కలు చిన్నారులు జీవితానికి వెలుగులు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రెండు చుక్కలు చిన్నారుల జీవితానికి వెలుగులు నింపుతాయని మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్ అన్నారు.ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి పోలియో చుక్కల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వరాహపురం పోతుమర్రు గ్రామాల్లో హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడుతూ తల్లితండ్రులు తప్పనిసరిగా ఐదు సంవత్సరాలలోపు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ పోలియో చుక్కలు వేయడం వలన చిన్నారులకు పోలియో సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడగలుగుతుందన్నారు తల్లితండ్రులు తప్పనిసరిగా తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.తమపరిధిలోని సెంటర్లలో అందరికీ పోలియో చుక్కలు వేయుటకు ఏర్పాటు చేశామని తల్లిదండ్రుల సహకరించి మహమ్మారిని పారద్రోలుదామని సమాజ హితైషులు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా అంగన్వాడీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టైపు పరీక్షలు58 మంది విద్యార్థులు హాజరు



రేపల్లె, మేజర్‌న్యూస్: మార్చి 2, 3 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు వారు నిర్వహించిన పరీక్షలు ఆదివారం రేపల్లె పాలిటెక్నికల్ కళాశాల సెంటర్ లో ప్రశాంతంగా జరిగినాయి. మొత్తము 58 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై టైప్ రైటింగ్ ఇంగ్లీష్ లోయర్ గ్రేడ్ కి 40 మంది, ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ కి 15 మంది, ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్ కి ఒక్కరు, తెలుగులో లోయర్ గ్రేడ్ కు ఒక్కరు, తెలుగు హైయ్యర్ గ్రేడ్ కి ఒక్కరుపరీక్షలకు హాజరైనారు. ఈ పరీక్షలు ప్రశాంతముగా, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎగ్జామ్ చీఫ్ అధికారిగా అంగిరేకుల పూర్ణ బాల శంకర్రావు వ్యవహరించారు.నరేష్ , అశోక్ కుమార్ , శివయ్య పరీక్షలు నిర్వహించినారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నాగార్జున



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పుణ్యక్షేత్రమైన తిరుమలలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామివారిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, వైసీపీ నాయకులు స్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో సంతనూతలపాడు జడ్పిటిసి దుంపా రమణమ్మ, చెంచిరెడ్డి దంపతులు, ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు దంపతులు, స్థానిక సొసైటీ చైర్‌పర్సన్ దుంపా యలమందారెడ్డి రాజేశ్వరి దంపతులు, చీమకుర్తి జడ్పిటిసి వేమా. శ్రీనివాసరావు ఝాన్సీ రాణి దంపతులు, చీమకుర్తి సొసైటీ చైర్ పర్సన్ జి.ఓబుల్ రెడ్డి, ఇనమనమెళ్లూరు ఎంపిటీసీ వాకా కోటిరెడ్డి, మద్దిపాడు మండల వైసీపీ అధ్యక్షులు మండవ అప్పారావు, నాయ కులు కే.శేఖర్ రెడ్డి, పి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# జగనన్న ఆశయానికి సంక్షేమ శాఖ అధికారుల తూట్లు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు అనేక సంక్షేమ పథకాలు వారి కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగింది. అందుకు అనుగుణంగా కిందిస్థాయి అధికారులు ఏమాత్రం పట్టినట్టు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారిని అసాంఘిక కార్యకలాపాల వైపు మరలే విధంగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల తీరుపై ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం గజ్జలకొండలో ప్రభుత్వ బాలుర ఎస్సీ హాస్టల్ గత కొన్ని దశాబ్దాల కాలంగా కొనసాగుతుంది. ఈ హాస్టల్ భవన నిర్మాణం కొన్ని దశాబ్దాల కాలంగా నిర్మాణం కాగా ప్రస్తుతం భవనం పూర్తిగా శిథిలావస్థలో దర్శనమిస్తుంది.వీటిపై చర్యలు తీసుకోవాల్సిన సాంఘిక సంక్షేమ అధికారులు నిర్లక్ష్యపు ధోరణితో విద్యా ర్థుల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారని ప్రకాశం జిల్లా ఆమ్ ఆద్మీ జిల్లా కన్వీనర్ వేషపోగు సుదర్శన్ అన్నారు. ఆయన బృందంతో కలిసి శనివారం ఆకస్మికంగా హాస్టల్ ను సందర్శన చేయడంతో హాస్టల్ బండారం ఒకసారిగా బట్టబయలైంది.హాస్టల్లో కనీసం గేటు కూడా లేకుండా,చుట్టూ ఉన్న ప్రహరీ పడిపోవడంతో అసాంఘిక కార్యక్రమా లకు సైతం చోటు ఉన్నదని, అలాగే హాస్టల్ లోపలికి సర్పాలు విష జంతు వులు రావడం కూడా జరుగుతు ందని, హాస్టల్లో వంటగది అధ్వాన స్థితిలో, అపరిశ్రుతంగా ఉన్నదని, విద్యార్థుల బాత్రూమ్స్ టాయిలెట్స్ ను సైతం లక్ష లు ఖర్చుపెట్టి నిర్మించిన వాడుకలో లేక పోవడం జరుగుతుందని,విద్యార్థుల నివసించే గదుల తలుపులకు కనీసం గొల్లాలు లేకుండా, కిటికీలు సైతం లేవని విద్యార్థులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు దృష్టి పెట్టి విచారణ చేసి విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తు,సీఎం జగనన్న ఆశయానికి తూట్లు పొడుస్తున్న సంక్షేమ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని ఆయన ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. పై విషయాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో కలెక్టరేట్ ఆఫీసు వద్ద నిరసన చేయడానికి అయినా వెనకాడబోమని ఆమ్ ఆద్మీ కన్వీనర్ సుదర్శన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నేడు చింతలపాలెంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం హెల్త్ సెంటర్ మిల్క్ సెంటర్లతో పాటు సిసి రోడ్లకు ప్రారంభోత్సవ కార్యక్రమం ఈనెల నాలుగో తేదీన మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో నిర్వహిస్తున్నట్టు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు చేతుల మీదగా పలు అభివృద్ధి భవనాలకు ప్రారంభోత్సవ కార్యక్రమం మంత్రి నిర్వహిస్తున్నట్టు మండల కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు కావున ఈ కార్యక్రమంకు మండలం జడ్పిటిసిలు ఎంపీటీసీలు ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఒక ప్రకటన తెలిపారు.

## పోలియో మహమ్మారిని పారద్రోలండి: డాక్టర్ హరీష్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల వైద్యాధికారి డాక్టర్ హరీష్ పాత్రికేయులతో మాట్లాడుతూ మండల పరిధిలో 0- 5 సంవత్సరాలలోపు పిల్లలు 3639 మంది ఉన్నారన్నారు. అందులో మొదటి రోజు 3591 మంది 98శాతం పోలియో చుక్కలు ఉపయోగించుకున్నారని అన్నారు. మండలంలో మొత్తం 31 పోలింగ్ కేంద్రాలతోపాటు, ఒక ట్రాన్సిస్టర్ కేంద్రాన్ని రైల్వే స్టేషన్ వద్ద, మరొకటిమండల వైద్యాధికారి మొబైల్ కేంద్రంతో సహా మొత్తం 33 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూట్ సూపర్వైజర్లుగా జెవి ప్రసాద్ రావు, కాలేశావళి, నాగేశ్వరమ్మలు నియమించబ డ్డారన్నారు. కార్యక్రమం రెండు రోజులు పాటు మం డలంలోప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి పోలియో చుక్కలు వేపించుకొని వారికి వేయడం జరుగుతుంది అన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొ ని మహమ్మారి అనే పోలియో వ్యాధిని తరిమికొట్టాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, ఏఎన్ ఎంలు, ఆశ వర్కర్లు, వాలంటీర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## మండేవారి పాలెం కు చెందిన 28మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరిక



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని, ఖాజీపాలెం పంచాయతీ, మండేవారిపాలెంకు చెందిన 28మంది వైసీపీ కార్యకర్తలు పిట్టలవాని పాలెం తెలుగుదేశం పార్టీ కార్యాల యం నందు పృథ్వీ రాజు , కృష్ణమూర్తి రాజు ఆధ్వర్యంలో టిడిపి జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదగా తెలుగుదేశం పార్టీ కండు వాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమావేశం పేరుతో చెట్లను నరకడం దారుణం



దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గల చెట్లును సమావేశంల పేరుతో నరికి వేయడం దారుణం అని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరి కొండా రెడ్డి అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం పట్టాలు పంపిణీ కార్యక్రమం జరగనుంది. సభను ఏర్పాటు చేయడానికి వేప చెట్లు అడ్డుగా ఉన్నాయని వాటిని మున్సిపల్, రెవిన్యూ సిబ్బంది నరికించరని అయన అన్నారు. ఈ ప్రాంగణంలో తహసీల్దార్, పోలీస్ స్టేషన్, సబ్ జైలు, ట్రెజరర్ కార్యాల యాలు ఉన్నాయి. వివిధ పనులు మీద దర్శికి వచ్చిన ప్రజలు చెట్లు కింద సేద తీరుతు ఉంటారు. చెట్లును నాటక పాగా ఏళ్ళ తరబడి ఉన్నా పచ్చని వేప చెట్లును నరకడం దారుణమని కొండా రెడ్డి అన్నారు.

# జే పంగులూరు ప్రభుత్వం మద్య దుకాణం లో ఇద్దరు ఉద్యోగులు అరెస్ట్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని జె పంగులూరు మండల పరిధిలోని రేణింగవరం గ్రామంలో పోలీస్ సిబ్బంది సరైన సమాచారంతో దాడులు జరిపి 352 అక్రమ మధ్య సీసాలను స్వాధీనం చేసుకొని వాటిని తరలిస్తున్న ప్రభుత్వ మధ్య దుకాణంలో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినారు.కేసు వివరాలలోకి వెళితే జే.పంగులూరు మండలం రేణంగివరం గ్రామంలో ప్రభుత్వ వైన్ షాప్ నుండి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్రభుత్వ వైన్ షాప్ లో పనిచేసే సేల్స్ మేన్స్ అయినటువంటి రేణింగివరం గ్రామానికి చెందిన బి.జనార్ధన్ రెడ్డి, వలపర్ల గ్రామానికి చెందిన పి. నరేష్ అను వారిద్దరు అధిక లాభార్జన కోసం ప్రభుత్వ వైన్ షాప్ నుండి అక్రమంగా భారీ మొత్తంలో 352 క్వార్టర్ బాటిల్స్ ను వివిధ ప్రాంతాల్లో ఎక్కువ లాభానికి అమ్మకోవడానికి మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా, ఈ విషయం పైన సరైన నిఘా వుంచి నిన్న తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఎస్సై కేకే తిరుపతిరావు వారి సిబ్బంది ఏ.ఎస్. ఐ కే. రవి, కానిస్టేబుల్స్ కె .విజయ్ కుమార్, జె.మత్తయ్య, హెూంగార్డ్ కట్టా లక్ష్మీనారాయణ అందరూ కలిసి వారిని పట్టుకుని ఎస్ఐ తిరుపతిరావు పై తెలుపబడిన వారిని అరెస్ట్ చేసి ముద్దాయిల దగ్గర నుండి 352 క్వార్టర్ బాటిల్స్ ను సీజ్ చేసి ముద్దాయిలు ఇద్దరు మీద కేసు నమోదు చేసి వారిని రిమైండ్ పంపు నిమిత్తం అద్దంకి అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ మద్యం, గంజాయి వంటి వాటి మీద తీవ్రంగా నిఘా ఉంచామని, జిల్లాలో ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి మద్యాన్ని సరఫరా చేసినా,అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించిన అట్టి వ్యక్తుల మీద చట్టపరంగా చర్యలు తీసుకోబడును అని,చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరి మీద అయినా చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఇటువంటి దాడులు కొనసాగుతూనే ఉంటాయని, కావున జిల్లా ప్రజలు కూడా సహకరించి ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియపరచాలని సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# రోటరీ ఆధ్వర్యంలో పోలియో చుక్కలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో పోలీయో ఏరియా హాస్పటల్ సిబ్బంది పోలీయో చుక్కలను మందును చిన్నారులకు వేశారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో ఆదివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోలీయో చుక్కల కార్యక్రమాన్ని ఏరియా హాస్పటల్ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 5సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలీయో చుక్కలు తప్పని సరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, బి హేమంత్‌కుమార్, డీవీ సురేష్, సత్యనారాయణ, బాల వెంకటేశ్వరరావు, ప్రతాప్, సురేష్, రామారావు, వైద్య సిబ్బంది సునీత, కుమారి, రాధ, గ్రేస్ తదితర రోటరీ క్లబ్ సభ్యులు, ఏరియా హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బాలయ్యకు నివాళులర్పించిన కృష్ణ చైతన్య

పొదిలి,మేజర్‌న్యూస్ : మండలంలోని నందిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు పోతురాజు బాలయ్య(ఇటుకబట్టీ బాలయ్య) మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని నందిపాలెంలో వైసీసీ మార్కాపురం ఇన్‌చార్జ్,గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో పొదిలి మండల ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి, సొసైటీ అద్యక్షులు ఆనికాల్ల ఈశ్వరరెడ్డి, సచివాలయం కన్వీనర్ గుంటూరు నాగిరెడ్డి, నగర పంచాయతీ బిసీ సెల్ అద్యక్షులు పులిగొర్ల శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయురాలు దోర్నాల వరలక్ష్మమ్మ, యూత్ నాయకులు గుంటూరు పిచ్చిరెడ్డి, బోనం బ్రహ్మారెడ్డి, కామునూరు వెంకటరావు, గ్రామ నాయకులు, వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.



# పల్స్‌పోలియో చుక్కలు ప్రారంభించిన సర్పంచ్

పొదిలి,మేజర్‌న్యూస్ : మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలో పల్స్‌పోలయో చుక్కలు వేసే కార్యక్రమాన్ని సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి ప్రారంభించారు. నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి పట్టణంలో కార్యక్రమం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి మారెళ్ళ పద్మ, అంగన్‌వాడీ కార్యకర్త నరసమ్మ, ఏఎన్ఎం విజయ, వైసీపీ సచివాలయం కన్వీనర్ భాను, జిల్లా కమిటీ సభ్యులు బండి అశోక్, మాజీ ఎంపిపి కె.నరసింహారావు, వైసీపీ పట్టణ కన్వీనర్ నూర్జహాన్‌బేగం, ఉద్యోగ సంఘం నాయకులు గూడూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.





# గుడిలో అన్నదానానికి బియ్యం దానం

చీరాల, మేజర్ న్యూస్: పుట్టిన రోజు సందర్భంగా గుడిలో పేదలకు అన్నదానం చేసేందుకు గోలి మల్లిఖార్జునుడు బియ్యం దానం చేయడం అభినందనీయమని వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ కొనియాడారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్లో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాత అయిన గోలి మల్లిఖార్జునుడు తన పెళ్ళి రోజు సందర్భంగా బియ్యం దానం చేశారు. ఈ సందర్భంగా పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ పేరాల శ్రీభద్రావతి సమేత భావనా రుషి స్వామి దేవాలయంలో అన్నదానానికి గోలి మల్లిఖార్జునుడు బియ్యం బస్తాను అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, పూర్ణచంద్రరావు, మధుసూధనరావు, తిరుపతిరావు, రమేష్, నారాయణమూర్తి, నారాయణరావు తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# బాలయ్యకు నివాళులర్పించిన వాకా వెంకటరెడ్డి

పొదిలి,మేజర్‌న్యూస్ :నందిపాలెం మాజీ సర్పంచ్ పోతరాజు బాలయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని సందర్శించిన మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ పెమ్మని ఓంకార్, ఆనికాళ్ళ రాజారెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మండల పరిధిలో పల్స్ పోలియో విజయవంతం

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పిహెచ్‌సి పరిధిలో 11 పల్స్ పోలియో కేంద్రాలు ఉన్నాయని, ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ బాలరాజు తెలిపారు. స్థానిక రోటరీ భవన్ నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయటం ద్వారా పల్స్ పోలియో రహిత సమాజాన్ని స్థాపించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం సోమ మంగళవారాల్లో కూడా జరుగుతుందని అన్నారు. వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షుడు బట్ట మోహన్ రావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో చుక్కలు వేయించడంలో పిహెచ్ సి సిబ్బంది, అంగన్వాడి, ఆశ వర్కర్లు, రోటరీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు, రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం, క్లబ్ సభ్యులుడాక్టర్ శివరామ కృష్ణ, కొత్త శ్రీనివాసరావు( వాసు), నున్న నాగేంద్రరావు, ఖదీర్ బాషా, ప్రతి వెంకట సుబ్బారావు, వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి కోటేశ్వరరావు, పొగడ దండ రవికుమార్, పి.శ్రీనివాసరావు, శ్యామ్, డాక్టర్ దివి పవన్, బండార్ రాజేష్, గలబా వీరబ్రహ్మం, అంగన్వాడీ టీచర్ ప్రసన్న, ఆశ వర్కర్ మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




# అర్హులకు యడం బాలాజీ ఇళ్ళ పట్టాలు

కారంచేడు, మేజర్ న్యూస్: పర్చూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యడం బాలాజీ అర్హులైన పేదలకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. మండలంలోని స్వర్ణ గ్రామ సచివాలయంలో ఆదివారం పేదలందరికీ ఇళ్ళు అనే కార్యక్రమంలో భాగం గా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలను యడం బాలాజీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యడం బాలాజీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ప్రజారంజక పాలన చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జడ్పీటీసీ యార్లగడ్డ రజని, మండల అధ్యక్షుడు దండా చౌదరి, జేఏసీయస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులున్నారు.



# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

## - జడ్పీటీసీ మారం, ఎంపీపీ తాటికొండ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఖాదర్ మస్తాన్ బి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేపించాలని సూచించారు. ప్రతి డోసు ఎంతో ముఖ్యమన్నారు, అంగవైకల్యం బారిన పడకుండా పొలియో టీకాలు పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐ. వెంకటేశ్వర రెడ్డి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు అందించే బాధ్యత మనదే

## - సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పోలియో మహమ్మారి నివారణ కొరకు అమలు చేస్తున్న జాతీయ పోలియో చుక్కల దినం సందర్భంగా పోలియో కేంద్రాలను గిద్దలూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలియో కేంద్రాలను పరిశీలించి ఆశా వర్కర్లకు ,ఏఎన్ఎం లకు అంగన్వాడి టీచర్లకు, వాలంటీర్లకు పోలియో చుక్కలపై విధి విధానాలపై తగిన సూచనలు సలహాలు అందించారు. ప్రభుత్వం పోలియో మహమ్మారి నిర్మూలన కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని కావున ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు అందించే బాధ్యతగా తీసుకొని పోలియో మహమ్మారి నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని సిబ్బందికి తెలిపారు.



# సిద్ధం సభను జయప్రదం చేయాలి

పొదిలి,మేజర్‌న్యూస్ : ఈనెల 10వ తేదీన మేదరమెట్లలో జరిగే సిద్ధం సభను విజయవంతం చేయాలని వైసీపీ మార్కాపురం ఇన్‌చార్జ్, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య కోరారు. ఆదివారం స్థానిక దర్శి రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకునే విషయమై పార్టీ మండల నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో మండల, పట్టణ వైసీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాలయ్యకు నివాళులర్పించిన కందుల

పొదిలి,మేజర్‌న్యూస్ : మండలంలోని నందిపాలెం గ్రామానికి చెందిన పోతురాజు బాలయ్య ఆదివారం మృతి చెందాడు. మృతదేహాన్ని సందర్శించిన టిటిపి మార్కాపురం ఇన్‌చార్జ్ కందుల నారాయణరెడ్డి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు ఓబులరెడ్డి, యల్లమంద, డాక్టర్ ఇమాంసా, వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.



# పల్స్ పోలియోలో బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు బీజేపీ పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు పాల్గొన్నారు.



# పల్స్ పోలియోలో కౌన్సిలర్లు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆదివారం గిద్దలూరు పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ 8, 9 వార్డుల కౌన్సిలర్స్ ముద్దర్ల లక్ష్మీదేవి శ్రీనివాసులు, గడ్డం భాస్కర్ రెడ్డి హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ అంగవైకల్యం లేని అందమైన బాల్యం చిన్నారుల హక్కు అది అందించడం మన బాధ్యత అన్నారు. ఐదు సంవత్సరాల చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు పోలియో వ్యాధి రాకుండా వ్యాక్సిన్ శతశాతం సమర్థవంతంగా పనిచేస్తున్నారు. 3, 4, 5వ తేదీ వరకు పోలియో చుక్కల కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో క్లబ్ రోడ్డు వార్డు ఏఎన్ఎం శ్వేత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులు వైఎస్సార్సీపీ విజయానికి కృషి చేయాలి

## - ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యేలు అన్నా, కుందూరు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆర్యవైశ్యులు అందరూ కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్సీపీ విజయానికి కృషి చేయాలని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. ఆదివారం గిద్దలూరులోని ఎస్.ఎస్.ప్లాజాలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యేలు అన్నా, కుందూరులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ 2009 ఎన్నికల్లో మెగాస్టార్ చిరంజీవి ఆశీస్సులతో గిద్దలూరు నియోజకవర్గ నుండి పోటీ చేసి గెలుపొందడం జరిగిందన్నారు. అనంతరం 2014 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాష్ట్రంలో రెండవ మెజారిటీ అందించిన గిద్దలూరు ప్రజల అభిమానం మరువలేనిదన్నారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నుండి పోటీ చేస్తున్న కుందూరును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కుందూరు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి మా కుటుంబం మార్కాపురం ప్రజలకు అండగా ఉండి మంచి చేయడం జరిగిందన్నారు. గత 5 సంవత్సరాల పాలనలో నేను మార్కాపురం అభివృద్ధికి కృషి చేశానన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటానని, వారి వ్యాపారం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు, వ్యాపారస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వివాహవేడుకలో గూడూరి, నారపుశెట్టి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో జరిగిన వివాహ కార్యక్రమంనకు టిడిపి నేతలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పుల్లలచెరువు మండల టిడిపి నాయకులు శనగ నారాయణ రెడ్డి కుమార్తెని దర్శి మాజీ సర్పంచ్ చంద్రగిరి గురువారెడ్డి కుమారుడితో వివాహం జరిగింది. ఆ కార్యక్రమానికి యర్రగొండ పాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, పలువురు నాయకులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ

వేటపాలెం, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో జిల్లాల వారీగా పాల్గొన్న విద్యార్థులలో బాపట్ల జిల్లా వేటపాలెం విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి



బంగారు పతకాలు సాధించారు. శ్రీ జవహర్లాల్ నెహ్రూ మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే (షోటోకాన్ ) నిర్వహించిన పోటీల్లో వేటపాలెం విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా బ్లాక్ బెల్ట్ కరాటే డాన్ మాస్టర్ బ్రహ్మానాయుడు విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల పట్టుదల, మాయొక్క శిక్షణలో రాణించి రాష్ట్రస్థాయిలో విజేత లేనందుకు చాలా ఆనందంగా ఉందని విద్యార్థులను అభినందించారు. బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు ఎస్.కె.రోషన్, వి.హితేష్, బి.వెంకట సాయిచరణ్ పొందగా, వెండి పథకాలు సాధించిన విద్యార్థులు బి.జాన్ రోనాల్డ్, ఎస్. పార్థసారధి, పి. గౌతమ్, ఏ. యశ్వంత్ పొందారు. కాంస్య పథకాలు సాధించినవారు ఎస్.వరుణ్ సాయి, ఎస్. చైతన్య, హేమంత్ సాయి ఉన్నారు. ఫైట్ విభాగంలో బి.వెంకట సాయి చరణ్ వెండి పథకం కైవసం చేసుకున్నారు.

## తాగునీరు రాక ఇబ్బంది పడుతున్న ఎస్సీ కాలనీవాసులు

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని అర్ధవీడు ఎసి కాలనీవాసులు త్రాగడానికి త్రాగునీరు రాక గత రెండు నెలల నుండి ఇబ్బంది పడుతున్నారు. ఈ ఎస్సీ కాలనీవాసులకు పైలెట్ ప్రాజెక్టు కింద గవర్నమెంట్ హైస్కూల్ దగ్గర నుండి ఎస్సీ కాలనీ వాసులకు వేరుగా పైపులైను పైలెట్ ప్రాజెక్ట్ కింద వేయడం జరిగింది.



గత ప్రభుత్వంలో ఉన్న మాజీ సర్పంచ్ ఎస్సీ కాలనీకి ఉన్న పైపులైనుకు గ్రామంలోకి ఉన్న పైపులైన్‌కు ఉమ్మడిగా కనెక్షన్ ఇవ్వడం వలన ఈ కాలనీవాసులకు త్రాగు నీరు ఆగిపోవడం జరిగినది. అప్పటినుండి కాలనీవాసులు ఇప్పటికి కొంతమంది ఊర్లోకి వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నారు. త్రాగునీరు రాకపోవడం వలన ఎస్సి కాలానివాసులు అందరూ బబుల్ వాటరను తప్పనిసరిగా కొనవలసిన పరిస్థితి. మా పైపులైను మాకు సపరేట్‌గా వేయమని ఎన్నోసార్లు పాలకులకు, అధికారులకు తెలియపరిచాము. ఇంతవరకు వేయలేదు జలజీవన్ మిషన్ కింద శాంక్షన్ అయినా ఈ కాలనీ నోచుకోలేదు. అక్కడక్కడ పైపుల్లో బ్లాక్ అవడం వలన కొన్నిచోట్ల మరమ్మతులు చేయక వాడుకునే నీరు కూడా రావట్లేదు. మా రెక్కాడితేగాని డొక్కనిండని పరిస్థితి మేము బాబుల్ వాటర్ కొనలేని పరిస్థితి వచ్చేది ఎండాకాలం కాలనీవాసులను దృష్టిలో ఉంచుకొని మరమ్మతులు చేయించి వాడుకునే వాటరు త్రాగునీరు అందించే విధంగా ఇప్పటికైనా అధికారులు స్పందించి జల జీవన్ మిషన్ కింద పైపులైన్లు వేసి ఇంటికొక కొలాయి కనెక్షన్ ఇచ్చి త్రాగునీరు అందివ్వాలని పాలకులను, అధికారులను పత్రికాపరంగా వేడుకుంటున్నామన్నారు..

## 97శాతం పల్స్ పోలియో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం 97శాతం నిర్వహించినట్టు కామేపల్లి ప్రాథమిక వైద్య అధికారి జి.రేష్మి పేర్కొన్నారు. ఆదివారం జరుగుమల్లి కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహించారు.



ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు వైద్య అధికారులు జి.రేష్మి తెలిపారు. అయితే కామేపల్లి పిహెచ్‌సి పరిధిలో 1504 చిన్నారులగాను 1471 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది సహకారంతో విజయవంతం చేయడం జరిగిందని ఆమె సందర్భంగా తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### - ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నిండు జీవితానికి పల్స్ పోలియో చుక్కలు ఆయువు లాంటిదని గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం గిద్దలూరు పట్టణములోని రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో కేపీ నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడారు. 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేపించాలని సూచించారు. ప్రతి డోసు ఎంతో ముఖ్యమన్నారు. అంగవైకల్యం



బారిన పడకుండా పోలియో టీకాలు పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవ్ రెడ్డి,మాజీ ఎంపీపీ వంశీధర్ రెడ్డి, వైసీపీ నాయకులు పరుచూరి నాగేశ్వరావు, బెల్లం రమాదేవి, వలి, పలువురు వైసీపీ నాయకులు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాల ద్వారా హక్కుల కోసం పోరాడుదాం

### మాలల సింహ గర్జన మహాసభకు తరలిన వాహనాలు

అద్దంకి, మేజర్ న్యూస్: ఐక్య ఉద్యమాలు చేసి హక్కుల కోసం పోరాడదామని జ్యోతి రమేష్ బాబు అన్నారు. మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు నాయకత్వంలో బాపట్లలో జరుగుతున్న మాలల సింహ గర్జన మహాసభకు అద్దంకి నుండి జ్యోతి రమేష్ బాబు



నాయకత్వంలో వంద మందికి పైగా బయలుదేరి వెళ్లారు. ఈ వాహనాలను పెద్దలు జ్యోతి చంద్రమౌళి, ఉబ్బ దేవపాలన జండా ఊపి ప్రారంభించారు. అనంతరం జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ మాలలు మాదిగలు వేరువేరుగా ఉద్యమాలు చేసుకొని పలస పడటం మంచిది కాదని ఐక్య ఉద్యమాలు చేసి హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం యోహాను, జై భీమ్ చంటిబాబు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, కొమ్మలపాటి బుజ్జిబాబు, కురుగంటి ఏడుకొండలు, గోపన బోయిన శ్రీనివాసరావు, అంగలకుర్తి హనుమయ్య, కొటికలపూడి శ్యామ్, నక్కల రాంబాబు, విస్సర్ల వెంకట సుబ్బారావు, ఎర్రమోతు గజేంద్రం, రాయుడు, వెంకట్ తదితరులు అద్దంకి నుంచి బయలుదేరి వెళ్లారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలో నామ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు పట్టణంలోని బలిజ పాలెం కు చెందిన విజయ్ కుమార్ (33) ఒంగోలులోని ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై భవాని సెంటర్ వైపు వెళుతున్నాడు. పాత



పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే వెనుకగా వస్తున్న లారీ వెనుక చక్రాల కింద పడి విజయ్ కుమార్ దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటన స్థలంలో మృతి చెంది ఉన్న విజయ్ కుమార్ ని చూసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. మృతుని తల్లి లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసుల వెల్లడించారు.

## ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులు సంక్షేమానికి బూచేపల్లి కుటుంబం ఉన్నామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం దర్శి పొదిలి రోడ్‌లోని శ్రీకరం ఫంక్షన్



హాల్‌లో ఉద్యోగులతో ఆత్మీయ సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్‌లో పి.ఎఫ్ స్లిప్‌లు ఇవ్వటం జరుగుతుంది అని, ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు వెంటనే ఇవ్వడం జరుగుతుంది అన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన పార్టీలకు అతీతంగా మేము పని చేస్తామని అన్నారు. జిల్లా పరిషత్ నిధుల నుండి గాని మా ట్రస్ట్ నుండి గాని సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రాబోవు ఎన్నికల్లో మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యం.ఈ.ఓలు రమాదేవి, రఘురామయ్య, హెచ్.యంలు ఖాదర్ మస్తాన్, చంద్ర మౌళి, వాక జనార్దన్ రెడ్డి, వెంకట రెడ్డి, పి.ఈ.టిలు అనిల్,అంజి రెడ్డి, శసాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంలో వైసీపీ నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: బెంగళూరులో జరిగిన వైకాపా ఆత్మీయ సమావేశంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామా లకు చెందిన వైసిపి నేతలు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ బీసీ కాలనీ ఏడవ వార్డు సభ్యులు ధూపాటి నారాయణ, హరిబాబు, కంచర్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

పామూరు, మేజర్‌న్యూస్: చిన్న పిల్లలు పోలియో మహమ్మారి భారీ న పడకుండా పోలియో చుక్కలు వేసి వ్యాధి నివారించవచ్చు అని వైసిపి నేతలు అన్నారు. పల్స్ పోలియో చుక్కల కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్. హాజీ గౌస్, వైద్యాధికారి సిహెచ్. సిహెచ్ మహేష్, వైకాపా నాయకులు కల్లూరి రామిరెడ్డి, పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్ రెడ్డి, చాంద్ బాషా, అంబటి కొండారెడ్డి, బోయిళ్ళ మహేష్, తిరుపతి, లక్ష్మీనారాయణ, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, జక్కు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేందకు కరాటే...

### – చీమకుర్తి ఎస్.ఐ.కృష్ణయ్య





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః విద్యార్థులల్లో చదువు ఒక్కటే సరిపోదని, వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకొనేందకు మరియు ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని చీమకుర్తి ఎస్.ఐ.కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం చీమకుర్తి పట్టణంలోని గాంధీనగర్ 8వ లైన్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూలులో బోధిధర్మ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కరాటే శిక్షణా శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.ఐ. కృష్ణయ్య మాట్లాడుతూ కరాటే నేర్చుకుంటున్న బాలికల్లో మనోధైర్యం పెరుగుతుందని, ఎలాంటి సంఘటనలు ఎదురైనా ఎదుర్కొంటామనే ధీమా వారికి వస్తుందన్నారు. జిల్లా స్థాయి కరాటే శిక్షణా శిభిరంలో 150 మంది విద్యార్థులు పాల్గొన్నారని, విద్యార్థులకు కటాసు, కుమ్మితే (ఫైటింగ్), నాంచాక్, స్టిక్ కటాస్, టెక్నిక్స్ వివిధ రకాల టెక్నిక్‌లల్లో శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ నీలిమ, సీనియర్ కరాటే మాస్టర్ తథాగత్ బోధిదర్మ మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ డి.వెంకటేష్, నర్సలాట్స్ ఫౌండర్ డి.ఎస్.కుమార్, జి.డేవిడ్, పి.అనిల్ రాజేష్, డిఎన్‌వి సుధాకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 1747 మందికి పోలియో చుక్కలు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గల 20 పల్స్ పోలియోకేంద్రాలు బస్టాండ్ ఆవరణలో ఒక ట్రెన్సిట్, ఒక మొబైల్ వ్యాన్, 1775 మంది ఐదు సంవత్స రాల లోపు పిల్లల లక్ష్యం కాగా 17 47 మంది పిల్లలకు ఆదివారం పోలియో చుక్కలు వేసినట్లు 98శాతం సాధించడం జరిగిందని స్థానిక వైద్యాధికారి డాక్టర్ హరిణి, నాగరాజులు తెలిపారు. సంతనూతలపాడులో జరిగిన పోలియో చుక్కలను సర్పంచ్ దర్శ నాగమణి పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆర్.ప్రసాద్, వి.వెంకటేశ్వరరావు, ఫార్మసిస్టు ఎల్.పద్మ, సలోమి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగనవాడి టీచర్లు, ఆయాలు, వాలంటీర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని డాక్టర్ హరిణి అన్నారు.

# అన్నానుకలిసిన తర్లుపాడు వ్యతిరేక వర్గం

### - గతంలో వారికీ జరిగిన అన్యాయంపై అన్నా దృష్టికి తీసుకెళ్లిన రెడ్డి యూత్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు గ్రామంలో వైసిపీ మార్కాపురం ఇంచార్జ్‌గా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు వచ్చినప్పటి నుండి తర్లుపాడు మండలంలో పలు గ్రామాల్లో అసమ్మతి నెలకొన్నది అందరికి విధితమే అయితే నిన్న తర్లుపాడు శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో రధోత్సవం నాడు బ్యానర్ లో ప్రోటోకాల్ లేకుండా ఎమ్మెల్యే ఇంచార్జ్ ఇద్దరి ఫొటోస్ లేకపోవటం ఆ విషయం పలు దినపత్రికలో రావటం అందరికి తెలిసిందే కానీ ఈ వర్గాపోరు తారా స్థాయికి చేరుతుందని గుసగుసలు ఆడుతున్న తరుణంలో తర్లుపాడు గణేష్ రెడ్డి యూత్ కొలగట్ల శ్రీనివాసరెడ్డి, ఏర్వ మహీధర్ రెడ్డి, ఆర్‌కె సత్యం రెడ్డి, కొప్పుల జగదీష్ రెడ్డి, ఏర్వ మస్తాన్ రెడ్డి, వెంకటేశ్వర్ల రెడ్డి, శ్రీనివాసరెడ్డి,పోలీరెడ్డి, ఏర్వ నాగిరెడ్డి, మారంరెడ్డి కృష్ణారెడ్డి, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, నడికట్టు బసిరెడ్డి,దాదాపు 20మంది తర్లుపాడు రెడ్డి యూత్ కంభంలో డిప్లమో కాలేజ్ సమీపంలో మార్కాపురం ఇంచార్జీ గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును కలిశారు. తర్లుపాడు లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒక నాయకుడు పై అసమ్మతి వ్యతిరేకతను వారికి జరిగిన అన్యాయం గురించి ఎమ్మెల్యే అన్నా రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు, 2019 ఎలక్షన్ మొదలుకుని రెడ్డి యూత్ పార్టీ కోసం ఎంతో కష్ట పడ్డామని దానికి తగిన గుర్తింపు న్యాయం వారికి జరగలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు, గతంలో ఏమి జరిగిందో వదిలేసి ఇకపై పార్టీ కోసం వైసిపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇక్కడికి పంపించారాని అయన మీద విధేయత తో పార్టీ గెలుపు కోసం కలిసి కట్టుగా శ్రమించి పని చేయండి మీకు తగిన గుర్తింపు న్యాయం చేసే బాధ్యత నాది అని ఎవరి ప్రమేయం లేకుండా ఎప్పుడైనా ఎక్కడైనా మీరు నన్ను సంప్రదించండి మీ సమస్యలు నా దృష్టికి తీసుకు రావొచ్చనీ అనటం తో రెడ్డి యూత్ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు వర్గపోరు ఇంతటితో ముగుస్తుందో లేదో తెలియాలి అంటే ఎలక్షన్ రిజల్ట్స్ వరకు వేచి ఉండాల్సిందే.



# 34 లక్షల అక్రమ గంజాయి పట్టివేత

### - అక్రమంగా ఒరిస్సా నుండి బెంగళూరుకు తరలింపు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: టంగుటూరు జాతీయ రహదారిపై ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న 34 లక్షల విలువైన గంజాయిని పోలీసులుస్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు ను అదుపులోనికి తీసుకున్నట్లు ఒంగోలు డి.ఎస్.పి ఎం కిషోర్ బాబు తెలిపారు. ఆదివారం సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరు వద్ద నున్న టోల్ గేట్ చెక్ పోస్ట్ కొంత దూరం లో ఇద్దరు వ్యక్తులు నరేంద్ర నాయక్, లైచన్ నాయక్ లు అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని విచారించగా వారి వద్ద ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న గంజాయి పట్టుబడినట్లు ఆయన తెలిపారు.వారి వద్ద 50 కేజీ, 34 లక్షలు రూపాయలు విలువ చేస్తాయని తెలిపారు. ఈ గంజాయిని ఒరిస్సా నుండి కేరళ కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అరెస్టు చేసిన ఇద్దరు నిందితులను కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. మరో కేసులో 5లక్షలు,8 కేజీ లు గంజాయి ని బేబీ కుట్టప్పన్ అదుపులోకి తీసుకొని అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిని అదుపులోనికి తీసుకున్న సీఐ డి రంగనాథ్ సెబ్ సీఐ వంశీధర్, టంగుటూరి ఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బందిని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

## తిరుమలలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామిని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున స్వామిని దర్శించుకున్నారు. రాష్ట్రంలో మరలా ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలనా అందించేలా ఆశ్వీరదించాలని సంతనూతలపాడు నియోజకవర్గంలో తనకు అత్యదిక మెజారిటితో గెలిచేలా ఆశ్వీరదించాలని స్వామివారిని కోరుకున్నట్లు రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ సమన్వయకర్త మేరుగ నాగార్జున తెలిపారు. మంత్రితో పాటు వైఎస్సార్‌పార్టీ శ్రేణులు గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, దుంపా చెంచురెడ్డి, దుంపా రమణమ్మ, వేమా శ్రీనివాసరావు, విజయ దంపతులు, దుంప ఎల్లమందారెడ్డి, మండవ అప్పారావు, వాక కోటిరెడ్డి, పోతినేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## టిడిపి హయాంలో ఎలా భయభ్రాంతులకు గురిచేశారో నాకుతెలుసు: బుర్రా

### - ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తూమాటి మద్దతు నాకే ఉంది



కందుకూరు, మేజర్‌న్యూస్: టిడిపి హయాంలో ఏ విధంగా నియోజకవర్గంను డిస్టబ్ చేశారో భయభ్రాంతులకు గురిచేశారో నాకు తెలుసు ఆ సంఘటనలు పునరావృతం కాకుండా నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా ఉండేలా చూస్తానని కనిగిరి ఎమ్మెల్యే, కందుకూరు వైకాపా సమన్వయకర్త బుర్రా మధుసూధన్‌యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన ఆత్మీయ సమావేవం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పరంపరను ఆయన సూచనలు, సలహాలతో ముందుకు తీసుకొని వెళుతాం. ఆయన బాటలోనే నియోజకవర్గంను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తూమాటి తాను మంచి స్నేహితులము వీరి మద్దతు నాకే ఉందని అన్నారు. కందుకూరు వైకాపా సమన్వయ కర్తగా తనను నియమించిన జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కందుకూరి ప్రజలు తనను ఆశీర్వదించాలని అన్నారు. రామాయపట్నం పోర్టు వల్ల పదివేల ఉద్యోగాలుఅందుబాటులోనికి వస్తాయన్నారు. కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపవడం అనే అంశం టిడిపికి ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా ఉందని ఎలా అధిగమిస్తారు అనే విలేకరుల ప్రశ్నకు బుర్రా 2026లో డీలిమిటేషన్ జరిగిద్దని పార్లమెంట్ ఒక జిల్లా అనే విధంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిందని అంటూ దాటవేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, న్యాయవాది ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## నూరేళ్ల జీవితానికి రెండు పోలియో చుక్కలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నిండు నూరేళ్ల జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరమని విశ్రాంత జిల్లాజడ్జి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఒంగోలు సీతారామపురం పోలియో బూత్ నెంబర్ 89లో చోడ సుబ్బారావు ట్రస్ట్ ప్రతినిధి చోడ శేష బ్రహ్మచారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని విశ్రాంతజిల్లా జడ్జి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో మహమ్మారిని దేశం నుండి పారదోలాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పోలియో బూత్ నెంబర్ పరిధిలో 139 చిన్నారులు ఉన్నారని వీరితో కలిపి చుట్టుపక్కల ప్రాంతం నుండి మరో 23 మంది అదనంగా రావడంతో మొత్తం 162 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. పోలియో సిబ్బందికి చోటా శేష బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఉచితభోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమం లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మంగమూరు డొంక ఏఎన్ఎం లక్ష్మీ భవాని, కోడ్ నెంబర్ 5 అంగన్వాడీ కార్యకర్త జీవరత్నమ్మ,ఆశా వర్కర్ జి రమాదేవి, లక్ష్మీకాంతం, వెంకటలక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## 28మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలోకి చేరిక



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఖాజీపాలెం పంచాయతీ, మండేవారిపాలెంకు చెందిన 35మంది వైసీపీ కార్యకర్తలు పిట్టలవాని పాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పృథ్వీ రాజు, కృష్ణమూర్తి రాజు ఆధ్వర్యంలో టిడిపి జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 273 మంది ఇన్విజిలేటర్ తొలగింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఇంటర్మీడియట్ బోర్డ్ పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను సుమారు 20073 మందిని విధుల నుండి రిలీవ్ చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. శనివారం పాఠశాల ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ జిల్లాల్లో పర్యటించి నా సందర్భంలో కొన్నిచోట్ల ఉపాధ్యాయులు సిలబస్‌లు పూర్తి కాలేదని తమ పరిశీలనలో తేలినట్లు, అందువలన వారిని తక్షణమే రిలీవ్ చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది అన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని 273 మంది ఉపాధ్యాయులను విధులను రిలీవ్ చేశామన్నారు. వారి స్థానంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చర్లను నియమించామన్నారు.







# జన సంద్రంగా మారిన మీ మాట.. నా బాట

అడుగడుగునా జన నీరాజనాలు

గెలుపే లక్ష్యంగా కార్యాచరణ

కిక్కిరిసిన రహదారులు.. జేజేలు పలుకుతున్న జనాలు

వేల కిలోమీటర్ల పాదయాత్రలో అనేక సమస్యలపై దృష్టి

ప్రతి ఇంటి తలుపు తట్టిన ప్రజా నాయకునిగా వేగేశన

సంకీర్ణ ప్రభుత్వంతో సంపూర్ణ మెజారిటీ దిశగా ప్రణాళిక

వేగేశన నరేంద్ర వర్మ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రస్తుత పరిణామాలు సంకీర్ణ ప్రభుత్వంకి ఎంతో అనుకూలంగా ఉంటూ ప్రజాదరణ లభిస్తూ దూసుకుపోతుంది. ఈ క్రమంలో ఇంత ఆదరణకు కారణం మీ మాట... నా బాట కార్యక్రమం.ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో73 వేల గృహాలు సందర్శించి 2500 కిలోమీటర్లు నడిచి ప్రతి ఇంటిలో ఆడపడుచులను పరకరించిన వ్యక్తి వేగేశన నరేంద్ర వర్మ. వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటు ప్రతి కుటుంబం పరిస్థితి అగమ్య గోచరంగా మారింది అన్నారు. టీడీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని నియోజక వర్గటీడీపీ బాధ్యులు వేగేశన నరేంద్ర అన్నారు. పిట్టలవాని పాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని వేగేశన పలకరించటంతో ప్రతి కుటుంబం పులకరించింది. కార్యక్రమం ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నా లక్ష్యం ప్రజల సంక్షేమం అన్నారు. ఈ సంక్షేమం కోసం నిరుద్యోగులకు తమ ఫౌండేషన్ ద్వారా ఉద్యోగావకాశాలు కలిపిస్తా మని హామీ ఇచ్చారు.ప్రతి గ్రామంలో త్రాగునీరు, సాగునీరు అందించే బాధ్యత టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యింది అన్నారు. మురుగు నీరు పారుదల లేక దోమల ఉధృతి అధికంగా ఉందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రతి ఇంటికి నీటి కుళాయిలు ద్వారనీరు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో అధికారపార్టీ అక్రుత్యాలు, అసాంఘిక కార్యకలాపాలు, అరికట్టి నిస్వార్థంగా, పారదర్శకంగా పాలన అందిస్తామన్నారు.రాబోవు రోజుల్లో తెలుగుదేశంపార్టీ, జనసేన సంకీర్ణప్రభుత్వంలో టీడీపీ గెలుపు తథ్యం అంటూ భవిష్యత్ ప్రజలకు తెలియ జేశారు. ప్రతి ఒక్కరూ తనను ఆదరించి తమ అమూల్యమైన ఆయుధంతో గెలుపు చేకూర్చాలని కోరారు.

# చంద్రన్నతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

ఆరాచక పాలనను ఓటు రూపంలో అంతం చేయాలి

తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టాలి

17వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన







ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలోని 17వ డివిజన్‌లోని పెళ్లూరులో నిర్వహించారు. దామచర్ల ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, బండారు మదన్, రాచగుండ్ల వెంకట్రావు, 17వ డివిజన్ అధ్యక్షులు సున్నిబోయిన జాలయ్య, గట్టుబోయిన కృష్ణ, అంచాల చంద్రశేఖర్, చిరుమమిళ్ల శ్రీను, మద్దూలూరి శేఖర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:బొద్దులూరి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి బిజేపి పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని పార్టీ జిల్లా కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సమీక్ష సమావేశం జరిగింది. బొద్దులూరి ఆంజనేయులు అధ్యక్షతన ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్లు మండల పార్టీ అధ్యక్షులు కో కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొద్దులూరి మాట్లాడుతూ 2014 నుండి 2024 వరకు ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ దామోదర్ అసెంబ్లీ కన్వీనర్లు యోగయ్యయాదవ్, గిద్దలూరు కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, ఎర్రగొండ పాలెం ఎనుముల నాగేశ్వరరావు, కొండేపి బాలకోటయ్య, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, అయినా బత్తిని సుబ్బారావు, రామయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన బీరంగుంట వైసీపి శ్రేణులు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం కొత్తపట్నం మండలం బీరంగుంట గ్రామానికి చెందిన వైసీపీ సానుభూతి పరులు మీరిగ ఆంజనేయులు, మీరిగ హనుమంతరావు, చిక్కాల చిన్నోడు, మద్ద రమేష్, మద్ద సురేష్, అంకమ్మరావులు టీడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు సుమారుగా 25 కుటుంబాలకు జనార్ధన్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉగ్ర



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆదివారం నాడు మండల కేంద్రమైన సిండికేట్ కెనరా బ్యాంకు సమీపంలో ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ప్రజలు దాహాన్ని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటివి ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తే మంచిదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు టిడపి నాయకులు కొండు విజయ భాస్కర్ రెడ్డి, సాల్మన్‌రాజు, కారంపూడి వెంకటేశ్వర్లు, మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరిస్తా : చంద్రశేఖర్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరి సమస్యలు విని పరిష్కారం కొరకు కురిచే కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి ఎర్రగొండపాలెం సమన్వయకర్త టి.చంద్రశేఖర్ అన్నారు శనివారం రాత్రి మండలంలోని నల్లగుంట్ల మరియు కొర్రపోలు పంచాయతీల యందు వైసీపీ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మన ఊరికి మన చంద్రశేఖర్ అన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ హాజరైనారు. ముందుగా పెద్దమంతనాల గ్రామంలో వెలసిన శ్రీమంతనాలమ్మ తల్లికి పూజలు నిర్వహించుకొని అక్కడనుండి పెద్దమంతనాల గ్రామంలో తిరిగి ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని త్వరలో పరిష్కారం దిశగా కృషి చేస్తారని గిరిజన ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.అనంతరం నల్లగుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి మన ఊరికి మన చంద్రశేఖర అన్న కార్యక్రమంలో భాగంగా గ్రామ శివారులనుండి గ్రామ నాయకుడు మొద్దు తిరుపతిరావు ఆధ్వర్యంలో భారీగా ఘన స్వాగతం పలికి మేళ తాళాలు డీజేలతో కేరింతలు కొట్టుకుంటూ కార్యకర్తలు కోలాహలం మధ్య ముందుగా స్థానిక ఎస్సీ పాలెంలో ప్రచారం నిర్వహించి స్థానిక చర్చి నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సందర్భముగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. రాబోవు రోజులలో ఇంకా మంచి పథకాలను పొందుటకుజగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు రాలు గుమ్మ పద్మజా ఎల్లేష్, జడ్పిటిసి సభ్యులు లతా చంద్రకాంత్ నాయక్ మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గంపూడి వెంకట్ రెడ్డి. మాజీ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర రెడ్డి చిట్యాల వెంకటరమణారెడ్డి. దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్. పెద్దమంతనాల సర్పంచి భూమన వీరన్న. మాజీ ఉపాధ్యక్షులు పెరుమాల సత్యనారాయణ వెన్న కాశిరెడ్డి కర్ర మల్లారెడ్డి. వెన్న సత్యనారాయణరెడ్డి. నల్లగుంట్ల గాంధీ. వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సురేష్‌చే సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం సింగరాయకొండ రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా చింతలపాలెం గ్రామానికి చెందిన పి.కోటేశ్వరమ్మకు 65000 సీఎం రిలీఫ్ ఫండ్ మంజులైందన్నారు. అదే మాదిరిగా పైడిపాడు గ్రామం నక్క శివకుమారికి 60 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడంతో ఆదివారం మంత్రి కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు.



## పిల్లలకు పోలియో చుక్కలు వేసిన నాగార్జున రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నిండు జీవితానికి రెండు చుక్కలు ఆయువు గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి గిద్దలూరు పట్టణంలో నిండు జీవితానికి పల్స్ పోలియో చుక్కలు ఆయువు లాంటిదని గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం గిద్దలూరు పట్టణము లోని రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో కేపీ నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడారు. 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేపించాలని సూచించారు. ప్రతి డోసు ఎంతో ముఖ్యమన్నారు, అంగవైకల్యం బారిన పడకుండా పోలియో టీకాలు పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవ్ రెడ్డి, మాజీ ఎంపీపీ వంశీధర్ రెడ్డి, వైసీపీ నాయకులు పరుచూరి నాగేశ్వరావు, బెల్లం రమాదేవి, వలి గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు, పలువురు వైసీపీ నాయకులు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



## బిఆర్ ఆక్స్‌ఫర్డ్‌లో పది విద్యార్థుల వీడ్కోలు సభ

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డులో గల బి.అర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం రాత్రి పదవ తరగతి వీడ్కోలు సభ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేటర్ శంకర్ విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులకు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు, పాఠశాల డీన్ రామారావు, ప్రిన్సిపాల్ మల్లికార్జున, నజీర్, సునీత తదితర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండలానికి చెందిన 297 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత



వైసిపి ప్రభుత్వానిదేనని అన్నారు. అర్హతే ప్రామాణికంగా అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలను లబ్ధిదారునికే నేరుగా అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క అంగుళం భూమిని కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు ప్రజలను మభ్య పెట్టి,అధికార పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఏమీ చేయలేదు కాబట్టే ప్రస్తుత ప్రభుత్వంపై నిందలు వేసి ప్రజలను తప్పుదారి పెట్టేంచేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, మండల స్థాయి వైఎస్ఆర్సీపీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## డాక్టర్ దద్దాలను సత్కరించిన ముత్యాల భారతినారాయణరెడ్డి

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జిగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పంచ్, నియోజకవర్గ వైసిపి నాయకులు ముత్యాల



భారతినారాయణరెడ్డి దంపతులు ఘనంగా సత్కరించారు.ఆదివారం బెంగుళూరు నగరంలోని నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి వచ్చిన సందర్భంగా ముత్యాల భారతినారాయణరెడ్డి తమఇంటికి ఆహ్వానించి దద్దాల నారాయణయాదవ్‌కు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా డాక్టర్ దద్దాలను సర్పంచ్ ముత్యాల నారాయణరెడ్డి దంపతులు ప్రత్యేక అభినందనలు తెలిపి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతులు, పలువురు మండలానికి చెందిన బెంగుళూరులో నివాసముంటున్న వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వార్డు మెంబర్ కొత్తపల్లి ప్రకాశం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో యడవల్లి గ్రామ వైసిపి వార్డు మెంబర్ కొత్తపల్లి ప్రకాశం, 10 వైసీపీ కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు గారి సమక్షంలో టిడిపిలో చేరారు. వారిని ఎరిక్షన్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి





ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం సమన్వయకర్త గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వ విధానాలు నచ్చక, తమ గ్రామ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని అందుకే తాము టిడిపిలో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, గుండారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి ప్రభుత్వంతోనే సంక్షేమం అభివృద్ధి

**- సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీలో బి.వెంగయ్య,నాయకులు**

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య,నాయకులు అన్నారు. ఆదివారం సిఎస్ పురం వి.ఆర్.నగర్ ప్రాంతంలో టీడీపీ అధిష్ఠానం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వివరించి రాష్ట్రంలో రాష్ట్రప్రజల సంక్షేమానికి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి అధికారం చేపట్టిన వెంటనే అమలుచేస్తారని అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి తెలుగుదేశం జనసేన ఉమ్మడిప్రభుత్వం ఆవశ్యకతను వివరించి టిడిపి సూపర్ సిక్స్ పథకాలైన ఆర్టీసీబస్సుల్లో మహిళలకు ఉచితబస్సుప్రయాణం,సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,తల్లికివందనం కింద కుటుంబంలో చదువుతున్న ప్రతివిద్యార్థికి సంవత్సరానికి పదిహేనువేల రూపాయలు, ప్రతిరైతుకు అన్నదాత పథకం కింద సంవత్సరానికి ఇరవైవేల రూపాయలు, పద్దెనిమిది సంవత్సరాల నుండి యాభైతొమ్మిదిసంవత్సరాల ప్రతిమహిళకు సంవత్సరానికి పద్దెనిమిదివే ల రూపాయలు,నిరుద్యోగ యువతకు ప్రతినెల మూడువేల రూపాయలు నిరుద్యోగభృతి కింద ఇవ్వనున్నట్లు వివరించిప్రజలు రామరాజ్య స్థాపనకు చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి ప్రతిఒక్కరూ మద్దతిచ్చి అండగా నిలబడి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, యన్‌సి మాలకొండయ్య, పోకల మాల్యాద్రి, బత్తుల వెంకటాద్రి, బండారు వెంకటరామయ్య, ఐ.శ్రీను, బత్తుల శ్రీను, బి.వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ లతాచంద్రశేఖర్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కరేడు ప్రాథమి ఆరోగ్య కేంద్రం పరిధిలోని 25 బూతుల్లో 3216 మంది పిల్లలకు వైద్యాధికారి డాక్టర్ కే.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు. ఐదేళ్ల లోపు పిల్లలకు 97శాతం నమోదైనట్లు ఆయన తెలిపారు. అలాగే చాగొల్లు సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. సోమ, మంగళవారం రెండు రోజులు మిగిలిన పిల్లలకు ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి రత్నజ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## నిండు జీవితానికి రెండు చుక్కలు



దర్శి, మేజర్‌న్యూస్: నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అని పోలియో చిన్నారుల కు చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని జడ్పి ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరారు. దర్శిలో ఆదివారం పోలియో చుక్కలు కార్యక్రమంను ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని అమ్మవారికి మొక్కలు చెల్లించినట్టు ఆలయ ఈవో ఆర్.శివ శంకర్ తెలిపారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు అమ్మవారి దర్శనం అనంతరం అమ్మవారి దర్శనం అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు ఈవో తెలిపారు.

## వెల్లటూరులో క్లస్టర్ సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు క్లస్టర్ పరిధి కి సంబంధించి వెల్ల టూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలలోకి ఏ విధంగా తీసుకు వెళ్ళాలి అనే అంశం పై రాబిన్ శర్మ టీమ్ నుంచీ అభిలాష్,ఈ సూపర్ సిక్స్ పదకాల గురించి వివరించటం జరిగింది క్లస్టర్ ఇంఛార్జి చినబాబు గారూ వెళ్ళటురు క్లస్టర్ లో ఎలక్షన్ క్యాంపెయిన్ మొదలు పెట్టాలి అని క్లస్టర్ లో వున్నట్టు వంటి గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్ బూత్ ఇన్ ఛార్జి లకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషు బాబు,క్లస్టర్ ఇన్ ఛార్జి మోటురుపుణ్య శ్రీనివాసరావు (చినబాబు), అభిలాష్, రాయన ప్రసాదరావు, వేజెండ్ల సతీష్,వాకా శ్రీను,వేములపల్లి కుమార్, నందిపాముల రమేష్,బోరుగడ్డ రాము,గోవర్ధనగిరి రవిచంద్ర,రావూరి ప్రసాద్ రాజులపాటి వెంకటేశ్వరరావు, పోతర్లంక రాజేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రావు సుబ్రహ్మణ్యంకీ బాపట్ల పార్లమెంటు స్థానాన్ని గిఫ్ట్‌గా ఇస్తా




మార్టూరు, మేజర్‌న్యూస్: రావు సుబ్రహ్మణ్యంకీ బాపట్ల పార్లమెంటు స్థానాన్ని గిఫ్ట్ గా ఇస్తానని తిరుపతి రావు హామీ ఇచ్చారు.ఈ మేరకు నవతరం పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యంని బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నలమాల తిరుపతిరావు మర్యాదపూర్వకంగా కలిసారు. వేమూరు రేపల్లె అద్దంకి నియోజకవర్గం వారి నుండి వారి డేటా తీసుకోమని రావు సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

# ఎన్నికలకు వైసిపి శ్రేణులు సిద్ధం కావాలి: పానెం చిన్న హనిమిరెడ్డి



బల్లికురవ, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో వైసీపీ శ్రేణులంతా అంతా సిద్ధం కావాలని అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రం లోని బల్లికురవ గ్రామంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి పానెం చిన్న హనిమి రెడ్డి,నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మారం వెంకారెడ్డి పాల్గొన్నారు.ముందుగా బల్లికురవ చేరుకున్న చిన్న హనిమిరెడ్డికి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బల్లికురవ పొలిమేర దగ్గర నుంచి హనిమి రెడ్డి వందలాది బైక్‌లతో ర్యాలీగా ఈర్ల గంగమ్మ తల్లి గుడికి చేరుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.

అనంతరం పార్టీ కా ర్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నేను ఎన్నికలు అప్పుడు కనపడే నాయకున్ని కాదని, నిత్యం ప్రజల్లో ఉంటానని అన్నారు. నన్ను నాయకుడిగా కాకుండా మీ ఇంట్లో ఒక బిడ్డగా చూడాలని అన్నారు. మీ అందరి సహకారంతో రానున్న ఎన్నికల్లో అద్దంకి ఎమ్మెల్యేగా గెలిచి అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్ప డతానని అన్నారు. మనమంతా కలిసి కట్టుగా పని చేయాలి అని అప్పుడే అద్దంకి విజయం సాధిస్తామని ప్రతి ఒక్కరూ 2024లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో మన ప్రభుత్వం చేసిన మంచిని గడప గడపకు తీసుకెళ్లాలని ఆ కుటుంబానికి జరిగిన మేలును వివరించాలని అన్నా రు. తద్వారా అద్దంకిలో వైసీపీ జెండా ఎగరవేయడం ద్వారా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర్ రావు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి వైఎస్ఆర్సీపీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

## దామచర్ల సత్యకు ఘన సత్కారం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య సమక్షంలో ఆదివారం జరుగుమల్లి మండలం వావిలేటిపాడు గ్రామం ఇటీవల వైసిపి పార్టీ నుంచి 25 కుటుంబాలు కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం 25 కుటుంబాలు మల్లవరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఒంగోలులో తన నివాసంలో వెళ్లి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీకి 25 కుటుంబాలు వచ్చే విధంగా కృషి చేసిన మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు దామచర్ల సత్య దృష్టికి తీసుకు వెళ్ళగా పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని ఇంకా పార్టీలో వచ్చిన వాళ్ళని తెలుగుదేశం పార్టీ ఎంతమంది వచ్చినా పార్టీలో ఆహ్వానిస్తామని దామచర్ల సత్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో హోమ పూజలు, పల్లకిసేవ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రతమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీ పీఠంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామి వార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం పల్లకీ పీఠంపై స్వామివార్లను ప్రతిష్టించి దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదశర్మ ఆధ్వర్యంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ ఇఓ గిరిరాజు నరసింహబాబు ఉభయదాతలు తులసి సుధాకరశ్రేష్టి శ్రీమతి వెంకటలక్ష్మీసుప్రజ దంపతులు గుత్తిరా జా బుజ్జమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనం తరం మిట్టపాలెం కోవిలంపాడు గ్రామాలలో మేళతాళాలు బాణసంచా పేలుళ్లమధ్య భక్తుల గోవిందనామస్మరణతో గ్రామోత్సవం నిర్వహించారు. అదేవిధంగా రెండవరోజు ఆదివారం ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి తదుపరి ప్రత్యేక మండపం నందు ఉభయదాతలు ఇండ్లచెరువు వెంకటస్వామి తిరపతమ్మ దంపతులు కుటుంబసభ్యులు వివిధ రకాల పూజలు హోమాలు నిర్వహించి అనంతరం లఘుపూర్ణాహుతి నిర్వహించి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి తీర్థప్ర సాదాలు అందజేశారు. అదేవిధంగా భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కె.చిన ఆదినారాయణ, ఇఓ జి.నరసింహబాబు, ఉభయదాతల దంపతులు, భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియోరహిత సమాజమే లక్ష్యం కావాలి: ఎస్ఐ ప్రేమ్ కుమార్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రెండు పోలియో చుక్కలు వేయించుకుని శాశ్వతంగా పోలియో మహమ్మారిని నిర్మూలించడం లక్ష్యంగా ప్రతిఒక్కరు కృషిచేసి పోలియో రహిత సమాజస్థాపనలో భాగస్వామ్యం కావాలని యస్ఐ జి.ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సంధర్భంగా మండల కేంద్రమైన సీఎస్ పురం బస్టాండ్ సెంటర్ నందు జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ, యస్ఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపిడిఓ జి.కృష్ణయ్య, వైద్యాధికారులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అయిదు సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులకు రెండు పోలియో చుక్కలు బాధ్యతగా వేయించుకుని సమాజంలో శాశ్వతంగా పోలియోను నిర్మూలించడానికి ప్రతిఒక్కరు భాగస్వాములై పోలియో రహిత సమాజానికి కృషిచేయాలని అన్నారు. అదేవిధంగా యస్ఐ ప్రేమ్ కుమార్, హ్యూమన్ రైట్స్ షేక్ గౌస్ బాషా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో మహమ్మారిని పారద్రోలదాం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: చిన్నారులకు రెండు చుక్కలు వేసి పోలియో మహమ్మారిని పారద్రోలుదామని ఎంపీటీసీ సభ్యులు రాతంశెట్టి లక్ష్మణ్ అన్నారు. కర్లపాలెం మండలం చింతాయపాలెం సచివాలయంలో పోలియో చుక్కల కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం సరస్వతి, అంగన్వాడీ కార్యకర్తలు లలిత తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యాన్ని రూపుమాపుదాం

-బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అగ్రహారం ప్రైమరీ స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ, ఇమ్యునైజేషన్ అధికారి టి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంధం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 5 సం.లపిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే ఇసుక దర్శి గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రోణాదుల పి.హెచ్.సి డా.దివ్యలహరి మాట్లాడుతూ పుట్టిన 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని అన్నారు. దీనిలో భాగంగానే ఆదివారం గ్రామంలోనే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ,జ్వరం ఉన్నా, విరోచనాలు అయిన, ముందు రోజు టీకాలూ వేసిన మరలా రెండు పోలియో చుక్కలు వేయించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎస్.నారాయణమ్మ, సీహెచ్ఓ భాస్కర్, ఆరోగ్య కార్యకర్త రమాదేవి, ఎం.వి.రమాదేవి, అంగన వాడీ టీచర్ రమాదేవి, మాధవి లత, పలువురు పాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు

## - పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీఓ



కనిగిరి, మేజర్‌న్యూస్: పోలియో వ్యాధి నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి గిరిజన కాలనీలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆర్‌డిఓ పాలపర్తి జాన్ ఇర్వీన్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎపి రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డిలు ప్రారంభించి పిల్లలకి పోలియో చుక్కలు వేశారు.ప్రజల సహకారంతోనే పోలియోను అంతం చేయవచ్చునని ప్రజల సహకారం లేకపోతే ఈ కార్యక్రమం విజయవంతం కాదని ఆర్‌డిఓ అన్నారు. 2012లో భారత దేశం పోలియో రహిత దేశంగా ప్రకటించబడిందని గుర్తుచేశారు. భారత దేశం పోలియో రహిత దేశంగా మారిందంటే నిరంతర కార్యక్రమం వల్లే జరిగిందని అన్నారు.ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ చైర్మన్, అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అన్నింటికంటే ఆరోగ్యమే మహాభాగ్యమని వారు అన్నారు.అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రెండు ప్రాణానికి రెండు చుక్కల అంగవైకల్యం రాకుండా రక్షణ అన్నారు. పోలియో రహిత దేశంగా ఉంద న్నారు. పల్స్ పోలియో కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ సృజన మాట్లాడుతూ 3న పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన పిల్లల వివరాల్ని తీసుకుని 4, 5 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్,వైద్యులు డాక్టర్ ప్రియార్ష నందా, డాక్టర్ ఫణి, ఎస్‌బిసిసి జిల్లా సభ్యులు కైలాస్ సత్యార్థి,సార్డ్స్ సంస్థ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ హెల్త్ సూపవైజర్లు, ఎఎన్‌యం లక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి, జనసేన ప్రభుత్వంలోనే అభివృద్ధి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ పేర్కొన్నారు. చీమకుర్తి పట్టణంలోని సూర్యనగర్, తోపు బజారు, శిద్దావారివీధిలో టిడిపి,జనసేన నాయకులతో కలసి



ఆదివారం రాత్రి "బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే చంద్రబాబుకు సీఎంగా పట్టంకట్టాలన్నారు. పట్టణంలో ఇంటింటా పర్యటించిన బి.ఎన్.విజయకుమర్‌కు మహిళలు హారతులిచ్చి ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలో చిన్నారులకు పోలియో

పామూరు, మేజర్‌న్యూస్: పోలియో వ్యాధి నివారణలో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మండలంలో చేపట్టిన పోలియో కార్యక్రమం మండలంలోని వాడవాడలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నారుల



తల్లిదండ్రులు తమ బిడ్డలు పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలను వేయించారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని జన కూడలిలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలియో చుక్కలు వేసుకొని మిగిలిన చిన్నారులను గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు.

# పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభం

కందుకూరు, మేజర్‌న్యూస్: పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఆదివారం కందుకూరు పటణ పరిధిలో 35 పోలియో బూతులు, 1 ట్రాన్సిట్ (ఆర్టీసీ బస్టాండ్),1 మొబైల్ టీమ్ ద్వారా 5457 మంది పిల్లలకి



పోలియో చుక్కలు విజయవంతం గా వేయటం జరిగింది. కందుకూరు ఏరియా హాస్పిటల్ నందు సూపరిండెంట్ డాక్టర్ శకుంతల ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం.ప్రియం వద పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో తూర్పు వడ్డిపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ పి. బ్యూలా గ్రేస్ , మాచవరం వైద్యాధికారులు డాక్టర్ జువేరియా భాను, డాక్టర్ రాకేష్ పద్మావతి,శోభ,సుధాకర్ సూపర్వైజర్లు, ఎంపీహెచ్వో షేక్ అరిపుల్లా, మరియు ఆరోగ్య మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు వరి గడ్డి వాములు దగ్ధం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో రెండు వరి గడ్డి వాములు దగ్ధం అయిన సంఘటన పులిపాడు పంచాయతీ పరిధిలోని బృందావనంలో ఆదివారం చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన దాసరి రమేష్, గూడూరి అశ్విరాథం లకు చెందిన రెండు వరి గడ్డి వాములు దగ్ధం అయ్యాయి. సుమారు 40వేల రూపాయలు ఆస్థి నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు సిగిరెట్ కాల్చి వేయడంతో రెండు వాములు దగ్ధం అయివుంటాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు.

# పల్స్ పోలియోను ప్రారంభించిన సర్పంచ్ సురేష్ బాబు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల బస్టాండ్ సెంటర్లో పల్స్ పోలియో



కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల పిహెచ్‌సి ఎఎన్‌యం తాతపూడి అపర్ణ దేవి, అంగన్వాడీ టీచర్స్, తాతపూడి మేరి ఉషశ్రీ, అనిశెట్టి నారాయణమ్మ, ఆశ వర్కర్ బేబీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను ఆదుకునేందుకే సూపర్ సిక్స్ పథకాలు



పామూరు, మేజర్‌న్యూస్: అన్ని వర్గాలను ఆదుకునేందుకే తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని టిడిపి నేతలు అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలో బాబు ఘురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు డివి మనోహర్, సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, ఉప్పలపాటి హరిబాబు, మద్దిశెట్టి రమాదేవి,పత్తు.మస్తాన్, షేక్ .చిన్న హాజరత్, యస్.డి ఖాదర్ బాషా, మాచర్ల రహిమాన్,మోబినా మౌలాలి, షేక్ .ఖాజావలి, దేవరపు మాల్యాద్రి, షేక్ .మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధ మూర్తి మల్లికార్జున రెడ్డిని పరామర్శించిన దద్దాల

కనిగిరి, మేజర్‌న్యూస్: సీఎస్ పురం మండల నాయకుడు ఇటీవల కాలంలో తలకు సంబంధించి సర్జరీ చేయించుకున్న, సిద్ధమూర్తి, మల్లికార్జున రెడ్డిని, ఆదివారం బెంగళూరులో తన స్వగృహంలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసిలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, వైసీపి నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, కందుల శ్రీనివాసులురెడ్డి, తోట అశోక్ తదితరులు ఉన్నారు.



# వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

కొండపి, మేజర్ న్యూస్ : ఆర్థిక సమస్య ల తో ఓ వ్యక్తి అదృశ్యం అయిన్నట్లు బాధితుడి భార్య ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీస్ లు కేసు నమోదు చేశారు. ఏస్. ఐ కృష్ణ బాజీ తెలిపిన వివరాల మేరకు, కొండపి కి చెందిన రాజారపు వెంకట రమణయ్య మార్చి 1 వ తేది నుంచి ఇంటి నుంచి బయట కు వెళ్లిన తిరిగి రాలేదని. అతడి ఆచూకీ కోసం విచారించినా దొరక్క పోవడంతో, తన భర్త కనిపించడం లేదని. రమణయ్య భార్య లక్ష్మి పోలీస్ ల కు ఫిర్యాదు చేసింది. ఈ విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ తెలిపారు.

# పల్స్ పోలియో విజయవంతం

## మార్కెట్ యార్డు నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన హనిమి రెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణ మరియు మండల పరిధిలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయింది. పట్టణంలోని మార్కెట్ యార్డు నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులదరికీ పోలియో



చుక్కలను వేయించి పోలియో రహిత సమాజానికి సహకరించాలని ఆయన కోరారు. అద్దంకి పట్టణ పరిధిలో ఆదివారం 96శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. సోమ, మంగళవారాలలో ఇంటింటికి సర్వే నిర్వహించి మిగిలిన చిన్నారులకు పూర్తి చేస్తామని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ జయసింహ అన్నారు. మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 22 బూత్ లు మరియు హైరిస్కు ఉన్న ఇటుక బట్టీల వద్ద కుంకుపాడు కల్లం స్పిన్నింగ్ మిల్లు నందు ఐదు సంవత్సరాలలోపు చిన్నారులదరికీ పోలియో చుక్కలు వేయించడం జరిగిందనీ వైద్యాధికారిణి డాక్టర్ నవ్యా రెడ్డి అన్నారు. తొలిరోజు మొత్తం 98 శాతానికి పైగా పోలియో చుక్కలు వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహర్ష, సిబ్బంది ఉన్నారు.



## నాయకులు తీసుకున్న జీతలు భత్యాలు ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలి

- వినుకొండ రాజారావు డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో పేరు నమో దు చేయించుకుని, నాయ కులు కావలసిన విధంగా ఓడి సౌకర్యాలు పొందుతూ, విధులకు డుమ్మా కొట్టి ఐదు సంవత్సరాలుగా ఉద్యోగులకు సాధించింది ఏమి లేదని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ వినుకొండ రాజారావు పత్రికా ప్రకటన ద్వారా ధ్వజమెత్తారు. ఐదు సంవత్సరాల తర్వాత గత11వ పిఆర్సిలోని అంశాల కోసం, ఉద్యోగుల బకాయి లు కోసం గగ్గోలు పెడుతున్నందున, నాయకులు సాధిం చినది ఏమిలేదనేది వాస్తవం అనీ వీరే ఒప్పుకున్నారు. ఆ విధంగా ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని, అక్రమంగా తీసుకున్న జీత భత్యాలు తిరిగి చెల్లించాలని, ఉద్యోగుల కు 11వ పిఆర్‌సిలో సాధించి పెట్టినది ఏమీ లేదన్నారు. డుమ్మా కొట్టి ఓడి పొందుతున్న నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఏ నాయ కుడు కూడా ఉద్యోగుల హక్కు లపై ఆడుకోకుండా క్రిమినల్ చర్యలు నమోదు చేయా లని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు డిమాండ్ చేశారు.

## పెద్దరికట్ల ఎస్సీ వసతి గృహం సందర్శన



కొనకమిట్ల, మేజర్‌న్యూస్: షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమల చెన్నకేశవ రావు ఆదివారం మండలంలోని పెద్దరికట్ల ఎస్సీ వసతి గృహాన్ని సందర్శించారు. ఇటీవల అనేకసార్లు పత్రిక న్యూస్ పేపర్లలో వచ్చిన మేరకు వసతి గృహంలో ఉన్న పిల్లలకి ప్రభుత్వం ఇచ్చిన మెను చార్ట్ ప్రకారం మెను ఇవ్వడం లేదు అని చాలీచాలని భోజనం పెడుతున్నారు. వార్డెన్ శ్రీనివాసరావు పిల్లలు బాగోగుల గురించి పట్టించుకోవట్లేదు చదువు గురించి పట్టించుకోవట్లేదు అలాగే పదవ తరగతి విద్యార్థులకు ట్యూటర్స్ ఎంతైనా అవసరం ఉంది. ఈ బాధ్యత రహితమైన వార్డెన్ శ్రీనివాసరావు పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని వెంటనే అక్కడ నుండి ఆయనను బదిలీ చేసి మంచి నిజాయితీగల సంరక్షకుని నియమించవల సింది గా సంబంధించిన అధికారులను జిల్లా కలెక్టర్‌ని అలాగే రాష్ట్ర అధికారులకు ఫిర్యాదులు చేస్తాను పెద్దరికట్ల వసతి గృహ ఎస్సీ పిల్లలకి న్యాయం జరిగేంత వరకు మా సొసైటీ తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనకలమెట్ల ఎస్‌సిఆర్‌పి ఎస్ కన్వీనర్ సిహెచ్ కిరణ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పర్యటించిన పోలీసు బృందం



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాలతో ఆదివారం పోతవరం, కంబాలపాడు గ్రామాలను పోలీసు సందర్శించారు. అక్కడ ప్రజలతో రాబోవు జనరల్ ఎలక్షన్ సందర్భంగా గ్రామాల్లో ఏదైనా సమస్యలు ఉంటే పోలీసువారి దృష్టికి తీసుకురావా లన్నారు. గొడవలు పడి శాంతిభద్రతలకు భంగం కలిగిం చినట్లయితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జికోటయ్య హెచ్చరించారు.

# కనిగిరి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా: దద్దాల





కనిగిరి, మేజర్‌న్యూస్: బెంగళూరులో కనిగిరి నియోజకవర్గం ప్రాంతానికి చెందిన వైసిపి శ్రేణుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథులుగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి , ఎమ్మెల్సీ తుమాటి మాధవరావులతో పాటు కనిగిరి వైఎస్ ఆర్సిపి ఇంచార్జ్ దద్దాల నారా యణ యాదవ్ పాల్గొని కనిగిరి ప్రాంత వైసీపీ శ్రేణులను మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా దద్దాల నారా యణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయపరంగా బీసీలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశం తోనే జగన్మోహన్ రెడ్డి తనకు టికెట్ కేటాయించారని, కనిగిరి ప్రాంత వైసిపి శ్రేణులు అందరూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని బీసీలందరూ అన్యాయం అయిపోయారని, జగన్మో హన్ రెడ్డి పరిపాలనలో బీసీలందరూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ రాజ కీయంగా కూడా ముందుకు పోవడం జరిగిందన్నారు. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా కనిగిరి నియోజకవర్గం ఇన్చార్జిగా బీసీ కులానికి చెందిన యువకుడైన దద్దాల నారాయణ యాదవ్ను నియమించడం జగన్మోహన్ రెడ్డికు బీసీల పట్ల ఉన్న ప్రేమ అభిమానాన్ని తెలియ చేస్తుందని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో వైసిపి తిరిగి మళ్లీ అధికారం లోకి వస్తుందని 175కు 175 స్థానాలు గెలవడమే లక్ష్యంగా పెట్టుకొని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇన్చార్జిలను నియమిస్తున్నారని, వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గెలిపించడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ మాధవరావు మాట్లాడుతూ 2019లో జరిగిన ఎన్నికల్లో కనిగిరి నియోజ కవర్గంలో వైఎస్ఆర్పి పార్టీ దాదాపు 40 వేల పైచిలుకు మెజార్టీతో గెలిచిందని ఇప్పుడు కూడా దాదాపు 50 వేల మెజార్టీతో కనిగిరి వైసీపీ గెలవడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, జడ్పిట ీసీలు మేకల శ్రీ వాసులు, మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి,వైసిపి నాయకులు ముత్యాల నారాయణ రెడ్డి, దేవకి వెంక టేశ్వర్లు, పి.మల్లిఖార్జునరెడ్డి, కటికల వెంకటరత్నం, డి.జయరెడ్డి, ఎంపీ టీసీలు, సర్పంచులు వైసిపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని వీడి వైసీపీలో చేరిన 15 ముస్లిం కుటుంబాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి పంచాయతీలో ఉన్న 15 ముస్లిం కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈరోజు సాయంత్రం బాపట్ల శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ సమ న్వయకర్త కోన రఘుపతి క్యాంప్ ఆఫీసులో పార్టీ కండు వాలు కప్పుకొని ఆయన సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి ది అని, ఈనాడు ముస్లింలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారన్నారు. కోన రఘుపతి అన్ని విధాలుగా బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఆయనతో పాటు కలిసి నడవాలని నిర్ణయించుకొని తాము టిడిపి పార్టీని వీడమన్నారు. ఈ



కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, మైనార్టీ నాయకులు అమీర్ బేగ్, ఎంపీటీసీ ఆసిఫ్ అలీ,వార్డు మెంబర్ ఇమ్రాన్, సుభాని , పేరలి సర్పంచ్ మల్లెల ఆదాము, ఉపసర్పంచ్ చిరంజీవి, గవిని ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ షాప్‌లు, రిటైల్ షాప్ మధ్య వివాదం

పొదిలి, మేజర్‌న్యూస్ : సెల్ షాప్ వారి మధ్య వివాదాన్ని సున్నితంగా భాస్కర్ పరిష్కరించారు. పొదిలి విశ్వనాథపురం సెల్ షాప్ హోల్ సేల్ యజమానులకు రిటైల్ షాప్ వారికి మధ్య వ్యాపారాలు చేసుకొను విషయంలో వారి మధ్య ఉన్న వివాదం తలెత్తింది. అది కాస్త పెద్దది కాగా పోలీస్ స్టేషన్ దాకా వెళ్ళిన కూడా పరిష్కారం కాలేదు. టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో విశ్వనాథపురంలోని వాసవి భవన్లో ఉభయులను కూర్చోబెట్టి భాస్కర్ తనదైన శైలిలో యలుకు నచ్చజెప్పి సమస్యను పరిష్కరించారు. ఈ సమస్యను పరిష్కరించే విషయంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, టిడిపి జిల్లా మైనార్టీ కార్యదర్శి షేక్ రసూల్, జిల్లా సెల్ షాప్ అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సహకరించారు. ఈ పంచాయతీలో



ముంతాజ్ సెల్ షాప్ యజమాని అల్లా బకాష్ ముల్లా సందాని, యక్కలి సందేశ్, శివ, కారంశెట్టి రవి, ముఖేష్, పవన్, ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు స్నేహితుడు విరాళం



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవాకా ర్యక్రమాలు పట్ల ఆకర్షితులై సంస్థ కన్వీనర్ కె.యల్లమందారెడ్డి చిన్న నాటి మిత్రుడు పివి సాయి రంగారావు విశ్రాంతి డిప్యూటీ కమిషనర్ కేంద్రీయ విద్యాలయం పొదిలికి వచ్చారు. సంస్థ కార్యాలయానికి విచ్చేసి సేవా కార్యక్ర మాలను గురించి అడిగి తెలుసు కున్నారు. కమిటీ వారికి సభ్యులకు, అభినందనలు తెలిపి రూ 10,000 విరాళం అందించారు. ఈ కార్యక్రమం లో కన్వీనర్ యల్లమందారెడ్డి, వైస్ ప్రెసి డెంట్ టి. వెంకట్రావు, ఉపాధ్యాయుడు అశోక్ బండి, డైరెక్టర్లు యక్కలి శేషగిరి, సామంతపుడి నాగేశ్వరరావు, డాక్టర్ మణి,ఉపాధ్యాయులు సుబ్బారావు, యెద్దు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం









రేపల్లె మేజర్‌న్యూస్: రేపల్లె మండలం రూరల్ గ్రామాలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా ముగించారు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచులు ప్రజాప్రతినిధులు పిల్లలకు పోలియో చుక్కలు వేసి చైతన్యం కల్పించారు ఈ సందర్భంగా నియోజకవర్గం అధ్యక్షులు మండలి అంజయ్య మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయడం వల్ల చిన్న పిల్లలు అంగవైకల్యం గురికాకుండా జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారని అందుకోసమే ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు తూచా పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఎలాంటి అపోహలు లేకుండా టీకాలు వేయించాలని అందులో భాగంగానే ప్రతి గ్రామ సర్పంచ్ విస్తృతంగా పర్యటించి ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు వేయించామని తెలిపారు పేటేరు పంచాయతీలో వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్, మండల సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ పెనుమూడి గ్రామ సర్పంచ్ దారం విజయ్,మోర్లవారిపాలెం పంచాయతీలో సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్, విశ్వేశ్వరం మోర్ తోట పంచాయతీలో సర్పంచ్ లు కర్రీ శివమల్లేశ్వరరావు, కారాని లక్ష్మీ శ్రీనివాసరావు, సింగు పాలెం పంచాయతీలో సర్పంచ్ రమాదేవి,అరవపల్లి సర్పంచ్ లోయ బాబు నా%శి%చారయ్య,ఉప్పుడి సర్పంచ్ గుజ్జర్లమూడి విజయ ఇమ్మానియేలు భాస్కర్, మండలంలో ఉన్న ప్రతి పంచాయతీలో ప్రజలకు పోలిచుక్కలు కార్యక్రమం నిర్వహించారు.